జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 334 విశాఖపట్నం | మంగళవారం 01 ఆగష్టు 2023 | 8 పేజీలు | వెల : 5.00



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.


విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

# అక్కడి భూమేది... ఇక్కడ గట్టేది..?

అమరావతి, : దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే ప్రహసనంగా మారుతోంది. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం, మసకబారిన మ్యాప్ లు, కానరాని గట్లు.. ఒకే సర్వే నెంబరుతో హక్కు పత్రాలు వెరసి క్షేత్ర స్థాయిలో వివాదాలకు దారితీస్తోంది. వేలాది గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వానికి నివేదికలు అందుతున్నా గ్రామాలు, పట్టణాల్లో అందుకు భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. దీనికితోడు సిబ్బందికి ప్రభుత్వ పరంగా వివిధ విభాగా లకు సంబంధించి పనిఒత్తిడి ఎదురు కావటంతో రీ సర్వే ప్రక్రియ నీరుగారుతోందనే విమర్శలు చోటు చేసుకుం టున్నాయి. దీంతో గ్రామ రెవెన్యూ సహాయకులు, సర్వే సిబ్బంది చేతులెత్తేస్తున్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి సైతం రీ సర్వే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మ కంగా తీసుకున్నారు. జగనన్న భూ రక్ష.. శాశ్వత భూ హక్కు కింద రీ సర్వేను ప్రభుత్వం చేపట్టింది. ఇందుకోసం రూ. 1000 కోట్లు కేటాయించింది. సర్వే ఆఫ్ ఇండియా సౌజన్యంతో రాష్ట్రంలో సర్వే సిబ్బంది, రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, రిజిస్ట్రేషన్ శాఖలను సమన్వయపరచి సింగిల్‌విండో విధానం ద్వారా అప్పటికప్పుడు హక్కు పత్రాలు జారీ చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఈ ఏడాది డిసెంబర్ నాటికి ల క్ష్యాలను పూర్తి చేయాలని నిర్దేశించింది.

### రీ సర్వే.. భారీ ఏర్పాట్లు

రాష్ట్ర వ్యాప్తంగా ఇందుకోసం 10,185 మంది సర్వేయర్లను నియమించి 75 అంశాల్లో శిక్షణ కూడా ఇచ్చింది. ప్రతి మండలానికి ఇద్దరు చొప్పున 1,358 మండల మొబైల్ మేజిస్ట్రేట్ పోస్టులు కూడా మంజూరు చేసింది. రీ సర్వే ద్వారా వచ్చిన అభ్యంతరాలు, వినతులు అక్కడికక్కడే పరిష్కరించే దిశగా యంత్రాంగాన్ని జాగృతం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 17,461 గ్రామాల్లో 1.07 కోట్ల మంది రైతులకు 2.47 కోట్ల సర్వే నెం బర్లలో 2.26 కోట్ ఎకరాల వ్యవసాయ భూముల్లో రీ సర్వేకు ఆదేశించింది. దీంతో పాటు 13,371 గ్రామ కమతాల్లో 85 లక్షల ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులు, 123 పట్టణ ప్రాంతాల్లో 40 లక్షల ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను గుర్తించాల్సి ఉంది. ఇందుకోసం ప్రత్యేకంగా 70 కోర్స్ (కంటిన్యూస్‌లీ ఆపరేటింగ్ రిఫరెన్స్ స్టేషన్స్) బేస్‌లు ఏర్పాటు చేయటంతో పాటు సర్వే సిబ్బందికి 1220 ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేసినట్లు అధికారులు చెబుతున్నారు. త్వరలో మరో 3300 రోవర్లు కూడా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. (మిగతా 2లో..)

## గ్రామాల్లో సమగ్ర సర్వేపై దృష్టిపెట్టాలి: జగన్



అమరావతి : పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖపై తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో సిఎం జగన్ సోమవారం సమీక్ష చేపట్టారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధిశాఖ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో సమగ్ర సర్వేపై దృష్టిపెట్టాలని ఆదేశించారు. డిజిటల్ లైబ్రరీల నిర్మాణం.. అర్బన్ ప్రాంతాల్లో కూడా చేపట్టాలన్నారు. గామాల్లో సమగ్ర సర్వేపై దృష్టి పెట్టాలని, చేయూత కింద స్వయం ఉపాధి పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని సూచించారు. గ్రామీణాభివద్ధి శాఖ కింద చేపట్టే ఉపాధి కార్యక్రమాలపై నిరంతరం సమీక్ష చేయాలన్నారు. , కార్యక్రమాల పని తీరుపై మదింపు చేసేందుకు శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు సీఎం జగన్. నివేదికల ఆధారంగా యూనిట్లు విజయవంతంగా నడిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, స్వయం ఉపాధి కార్యక్రమాల్లో మహిళలకు చేయూతనిచ్చి నడిపించడం చాలా కీలకమన్నారు. ఆగస్టు 10న మహిళలకు సున్నావడ్డీ కార్యక్రమం నిర్వహించాలని సీఎం జగన్ సూచించారు. ఈ సమావేశానికి సీఎస్ జవహర్‌రెడ్డి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### నేడు విశాఖలో జగన్ పర్యటన..

అమరావతి: విశాఖపట్నంలో నేడు సిఎం జగన్ పర్యటించను న్నారు. కైలాసపురం పోర్టు ఆసుపత్రి సమీపంలో ఇనార్బిట్ మాల్ నిర్మాణానికి సీఎం భూమి పూజ, అనంతరం జీవీఎంసీకి చెందిన 50 అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమాలు ముగిసిన తరువాత సిరిపురంలోని ఏయూ క్యాంపస్ లో ఎలిమెంట్ ఫార్మా ఇంక్యుబేషన్ సెంటర్, బయో మానిటరింగ్ హబ్‌తో సహా ఐదు ప్రాజెక్టులకు సంబంధించిన భవనాలను సీఎం ప్రారంభించనున్నారు. అనంతరం ఆంధ్ర యూనివర్శిటీ విద్యార్థులతో ఇంటరాక్ట్ కానున్నారు.

## ఎయిమ్స్‌ను నాశనం చేస్తోన్న మోడీ ప్రభుత్వం : జైరాం రమేశ్




న్యూఢిల్లీ : న్యూఢిల్లీలోని ఎయిమ్స్ పరిశోధన ప్రాజెక్టులపై పనిచేస్తున్న శాస్త్రవేత్తల పదవీకాలాన్ని కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ ఆరేళ్లపాటు పరిమితి విధించింది. ఈ కాల పరిమితిపై కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరం రమేష్... నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ట్వీట్ చేశారు. 'దశాబ్దాలుగా నిర్మించిన ప్రపంచస్థాయి పరిశోధనా సంస్థను మోడీ ప్రభుత్వం మోక్రోమేనేజ్ చేయడానికి, చివరికి దాన్ని నాశనం చేయడానికి ప్రయత్నించిందనడానికి ఇది మరో ఉదాహరణ' అని రమేష్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ ట్వీట్‌కు జతగా శాస్త్రవేత్తల కాలపరిమితికి సంబంధించిన మీడియా నివేదికను కూడా ఆయన ట్యాగ్ చేశారు. అలాగే హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ పార్లమెంటరీ స్టాడింగ్ కమిటీ సభ్యునిగా నేను ఉన్నప్పుడు 2015 ఆగస్టులో 'ఎయిమ్స్ స్వయంప్రతిపత్తి, పరిశోధనా సామర్థ్యం, సామర్థ్యాన్ని బలోపేతం చేసే ఉద్దేశంతో దాని పనితీరుకు సంబంధించిన నివేదికను స్టాడింగ్ కమిటీ సమర్పించింది. అయితే ఇప్పుడు దానికిబదులుగా.. సైన్స్ అంటే ఏమిటో తెలియనివారు, రీసెర్చ్ ఎలా జరుగుతుందో అర్థంకానివారు ఆదేశాలు జారీ చేస్తున్నారు' అని రమేష్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.కాగా, మోడీ ప్రభుత్వం విధించిన ఈ కాలపరిమితికి సంబంధించిన ప్రతిపాదనను ఎయిమ్స్ పరిశోధనా శాస్త్రవేత్తలు ఈ నెల ప్రారంభంలోనే వ్యతిరేకించిన సంగతి తెలిసిందే.

### అంబటి రాయుడుపై అమరావతి రైతులు ఆగ్రహం

అమరావతి : మాజీ క్రికెటర్ అంబటి రాయుడికి నిరసన సెగ తగిలింది. ఏపీ రాజధాని అమరా వతి ప్రాంతంలోని తుళ్లూరు మండలం వెలగపూడికి అంబటి రాయుడు సోమవారం వెళ్లారు. ఈ సందర్భంగా అమరావతి రైతులు ఆయనను కలిశారు. అమరావతికి మద్దతు పలకాలని రాయుడిని కోరారు. తమ సమ స్యలను వినాలని అభ్యర్థించారు. తమకు మద్దతు తెలపక పోయినా పర్వాలేదు, సమస్య లను వినాలని రైతులు కోరారు. అయితే తనకు సమయం లేదని, మీ సమస్యలను మరోసారి వింటానని చెపుతూ రాయుడు అక్కడి నుంచి వెళ్లిపో యారు. దీంతో రాయుడుపై అమరావతి రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 'ఎన్ని ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి'..

### కేంద్రాన్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : మణిపూర్‌లో మే నెలలో హింసాకాండ ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు రాష్ట్రంలో మహిళలపై జరిగిన నేరాలపై ఎన్ని ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని సుప్రీంకోర్టు సోమవారం కేంద్రాన్ని ప్రశ్నించింది. ఈ ప్రశ్నకు కేంద్రం, మణిపూర్ ప్రభుత్వం మౌనం వహించాయి. మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగంగా ఊరేగించిన ఘటనపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. మణిపూర్‌లో ఈ ఘటన ఒక్కటే జరగలేదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై. చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. హెూం సెక్రటరీ అఫిడవిట్‌లో ఇది స్పష్టంగా కనిపిస్తోందని, ఫిర్యాదులు దాఖలయ్యేలా, ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యేలా విస్తృత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మణిపూర్‌లో ఇటీవల వెలుగులోకి వచ్చిన వీడియో ఘటన, అలాగే రాష్ట్రంలో జరిగిన ఘర్షణలపై దాఖలైన పిటిషన్లపై సోమవారం సిజెఐ డివై.చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. బాధితుల తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఈ కేసును కేంద్రం సిబిఐకి అప్పగించడంపై ఆ మహిళలు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిపారు. అలాగే ఈ కేసును అస్సాంకి బదిలీ చేయాలన్న ప్రభుత్వ అభ్యర్థనను కూడా తిరస్కరించినట్లు కోర్టుకు వెల్లడించారు. నిష్పక్షపాత విచారణ కోసం సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు సాగాలని కపిల్ సిబల్ కోరారు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో కేసు దర్యాప్తుకు ఎలాంటి అభ్యంతరం లేదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు.

## రానున్న ఎన్నికల్లో ఓడిన తర్వాత మోదీ విదేశాల్లో స్థిరపడతారు: లాలూ ప్రసాద్ యాదవ్



పాట్నా: బీహార్ మాజీ సీఎం, రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓడిన తర్వాత ప్రధాని మోదీ విదేశాల్లో స్థిరపడతారని అన్నారు. ప్రతిపక్షాల కూటమి 'ఇండియా'పై ప్రధాని మోదీ ఇటీవల పలు విమర్శలు చేశారు. ఆ కూటమిని 'క్విట్ ఇండియా'గా అభివర్ణించారు. మోదీ చేసిన ఈ వ్యాఖ్యలపై స్పందించాలని లాలూ ప్రసాద్ యాదవ్‌ను మీడియా కోరింది. దీనికి ఆయన తనదైన స్టైల్లో బదులిచ్చారు. దేశాన్ని వీడే ఆలోచనలో మోదీనే ఉన్నారని, అందుకే ఆయన విదేశాల్లో తిరుగుతున్నారని విమర్శించారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంలో ప్రధాని మోదీ ఉన్నారని లాలూ ప్రసాద్ యాదవ్ అన్నారు. అందుకే ఆయన విదేశాల్లో ఏకాంత స్థలం కోసం చూస్తున్నారని తెలిపారు. పిజ్జాలు, మోమోలు, చౌమీన్‌లు ఆస్వాదించే ప్రాంతం కోసం ఆయన వెతుకుతున్నారని ఎద్దేవా చేశారు. పెద్ద కుమారుడు, బీహార్ మంత్రి తేజ్ ప్రతాప్ యాదవ్ ఆదివారం ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో లాలూ ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన పలు ప్రశ్నలకు తనదైన చమత్కార ధోరణిలో ఆయన సమాధానాలిచ్చారు. దీంతో అక్కడున్న వారంతా నవ్వుకున్నారు.




# అక్కడి భూమేది... ఇక్కడ గట్టేది..?

(మొదటి పేజీ తరువాయి)

అన్ని జిల్లాల్లో డాటా ప్రాసెసింగ్ సెంటర్లు కూడా ఏర్పాటు కావాల్సి ఉంది. అత్యాధునిక పద్ధతుల్లో సర్వేకు ఎయిర్‌క్రాఫ్ట్‌లు, హెలికాప్టర్లు, 30 హై ఎండ్ డ్రోన్లు, 1780 జీఎన్ఎస్ఎస్ రోవర్లు వినియోగంలో ఉన్నాయి. ఇప్పటి వరకు 11,200 గ్రామాల్లో 96వేల చదరపు కిలోమీటర్ల పరిధిలో 81 శాతం డ్రోన్ ఫ్లయింగ్ జరిగినట్లు చెబుతున్నారు. మొత్తం 2260 గ్రామాల్లో 22వేల చదరపు కిలోమీటర్ల పరిధిలో ఈ ఏడాది జూన్ నాటికి డ్రోన్, ఏరియల్ ఫ్లై పూర్తి కావాల్సి ఉంది. రెండోవిడత 2వేల గ్రామాల్లో భూములకు సంబంధించి 7,86,145 రైతుల ఖాతాలకు 6,86,538 హక్కుపత్రాలు సిద్ధం చేసినట్లు చెబుతున్నారు. తొలి దశ రీ సర్వే పూర్తయిన రెండువేల గ్రామాల్లో 43 లక్షల పట్టా సబ్ డివిజన్లు చేసినట్లు ప్రభుత్వానికి నివేదిక అందింది. ఇందులో రెండు లక్షల వరకు మ్యుటేషన్లు జరిగాయని చెబుతున్నారు. అయితే వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నట్లు అధికారులే గుసగుసలాడుతున్నారు. సర్వేలో భాగంగా 2797 గ్రామ రెవెన్యూ అధికారులు, 7033 పంచాయతీ కార్యదర్శులు, 3,664 వార్డు ప్రణాళిక కార్యదర్శులను నియమించారు. వీరితో పాటు సర్వే సిబ్బంది వివాదాల పరిష్కారానికి ఏర్పాటైన కమిటీలు సమన్వయంతో పనిచేస్తే రీ సర్వే నిర్విఘ్నంగా కొనసాగేదనే వ్యాఖ్యానాలు వినవస్తున్నాయి.. రీ సర్వేలో ముందుగా ఫాం 20 కింద నోటీసులు జారీచేసి గ్రౌండ్ ట్రూతింగ్ నిర్వహిస్తారు. ఆతరువాత డ్రోన్ ఫ్లయింగ్ ప్రక్రియ అనంతరం సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ సహాయకులు, డిజిటల్, ప్లానింగ్ సెక్రటరీలు, వలంటీర్లు అంతా క్షేత్ర స్థాయిలో రైతుల అభ్యంతరాలను స్వీకరించాల్సి ఉంటుంది.

ఇవీ సమస్యలు

అయితే డ్రోన్ ఫ్లయింగ్ జరిగాక సర్వేకు సంబంధించిన మ్యాపింగ్‌లో అసలు భూములు గుర్తుపట్టే పరిస్థితులు లేవని చెబుతున్నారు. రైతులకు ఫాం 20 నోటీసులిచ్చే బాధ్యతను వీఆర్ఏలకు అప్పగించి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. వీఆర్ఏలతో పాటు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ప్రభుత్వ కార్యక్రమాలు జగనన్న సురక్ష కింద సర్టిఫికెట్లు, ఇతర సంక్షేమ పథకాల అమలు తదితర పనుల్లో తలమునకలై ఉన్నారు. గ్రామ, వార్డు కార్యదర్శులకు అధికారులు టార్గెట్లు నిర్దేశిస్తున్నారు. దీంతో రీ సర్వేకు వీరు దూరంగా ఉంటున్నారు. వీఆర్ఏలు కూడా సాధారణ రెవెన్యూ విధులతో పాటు సురక్ష కార్యక్రమం, సీసీఆర్‌సీ కార్డులకు (కౌలురైతులకిచ్చే కార్డులు), నీటి తీరువాలో టార్గెట్లతో పాటు బూత్ లెవల్ అధికారిగా ఎన్నికల ఓటరు జాబితా సవరణ విధులకు హాజరవుతున్నారు. ఓ రకంగా రీ సర్వే పేరెత్తితే వీరు ఆందోళనకు లోనయ్యే పరిస్థితులు నెలకొన్నాయని చెబుతున్నారు.

గ్రౌండ్ ట్రూతింగ్ , డ్రోన్ ఫ్లైయింగ్ ప్రక్రియ పూర్తయ్యాక రైతులను సమావేశపరచాలి. అయితే గ్రామాల్లో రైతులంతా అందుబాటులో ఉండే పరిస్థితి లేదు. ఓఆర్ఆర్ మ్యాపింగ్ తరువాత లాగిన్ ద్వారా వచ్చే సర్వే నెంబర్లను పరిశీలించి అవసరమైతే మ్యుటేషన్లు, కరెక్షన్లు చేయాల్సి ఉంటుంది. ఆ తరువాత చల్తా నెంబర్ కేటాయిస్తారు. గతంలో ఓ సర్వే నెంబరు పరిధిలో ఉన్న సబ్ సర్వే నెంబర్లు కలిగిన భూముల యజమానులకు కూడా చల్తా నెంబర్‌లోనే హక్కుపత్రం కేటాయిస్తారు. దీంతో తిరిగి హద్దుల వివాదాలు తలెత్తుతున్నాయి. ఈ ప్రక్రియ అనంతరం ఫాం 19 నోటీసులు అందించే విషయంలో కూడా అవసరమైన సదుపాయాలు లేక సర్వే, గ్రామ రెవెన్యూ సహాయక సిబ్బంది అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. క్షేత్రస్థాయిలో సిబ్బంది ఇబ్బందులపై ఉన్నతాధికారులు దృష్టి సారించకపోవటంతో రీ సర్వే కథ మొదటికొచ్చే పరిస్థితి లేకపోలేదు. వీఆర్ఏలు, సర్వే సిబ్బంది, గ్రామ, వార్డు సచివాలయ కార్యదర్శులకు అదనపు పనిభారాన్ని తగ్గించి రీ సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటే దేశంలోనే తొలిసారిగా చేపట్టిన కార్యక్రమానికి సార్థకత.

## జొన్నవాడ -బుచ్చి రోడ్డు పునరుద్ధించాలి



బుచ్చి టౌన్ : ప్రజాపాలన ప్రతినిధి: బుచ్చిరెడ్డిపాలెం నుండి జొన్నవాడ వైపు వెళ్లే రహదారిలో నిత్యం రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రముఖంగా సాల్మాన్ పురం గ్రామం వద్ద రోడ్డు ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుంటూ వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా సోమవారం నెల్లూరు నుండి బుచ్చిరెడ్డిపాలెం వైపుకు వస్తున్న ఓ ద్విచక్ర వాహనం ఓ గుంటలో పడడంతో అదుపుతప్పి పడిపోయింది. దీంతో బైక్ పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. సాల్మన్ పురం గ్రామం వద్ద స్పీడ్ బ్రేకర్ వేసిన అక్కడ ఉన్న గుంటను మరమ్మతు చేయకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటూ ప్రజలు గాయాల పాలవుతున్న పరిస్థితి నెలకొంది. అధికారులు కూడా ఇన్ని ప్రమాదాలు చోటుచేసుకుంటున్న రోడ్డు మరమ్మతులు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి వెంటనే ఆ గుంట ను మరమ్మత్తు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. గాయపడిన వారిని 108 లో నెల్లూరు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ వీర ప్రతాప్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. గాయపడిన వారి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నగ్న భారత పర్వం

అక్కడ విధ్వంసం విచ్చలవిడిగా
వీరవిహారం చేస్తోంది
అక్కడ నరమేధం చూడలేక
క్రూరమృగాలు సైతం
పారిపోతున్నాయిజి

అక్కడ హత్యాచారాలు
పత్రికలు రాయలేక కలాలు తడబడుతూ నేలకు
ఒరిగిపోతున్నాయ్!

అమ్మచీరను విప్పుతుంటే
ఫోటోలు తీయలేక కెమెరాలే
కళ్ళు మూసుకుని నేలవైపో ఆకాశంవైపో చూస్తున్నాయి!

ఇది ఆది వాసుల ఆనవాళ్ళు చేరిపే అమానవీయ
దమనదుష్కృతి!

అక్కడ అగ్నికి ఆహుతౌతున్న నిర్భాగ్యుల సజీవదేహాలు
జనావాస గృహాలు
అఖండ భారతదేహ విభాగాల
ఛిద్రణతో దారుణ కులరణక్షేత్రం
విశృంఖల స్త్రీమాన హననాల
భారత మత నగ్నత్వ సదృశ్యం
కాదు కాదు..
ఓ మనిషీ అదే నీ"జన్మభూమి" మాతృత్వం !
ఒక్కసారి చూసుకో ఆమెలో
ఓ అమ్మనో ఓ చెల్లినో!
ఆది మానవాళి ముఖ దర్పణం!

అక్కడ అత్యున్నత పీఠంపై
గాంధారిలా ఆమె
మరోవైపు ఆజాతి పునాదులనే
తవ్వేస్తున్నారు, కూల్చేస్తున్నారు

భారత దేశం నా మాతృభూమి
భారత పౌరులమైన మేమంటూ
ప్రతిజ్ఞ పీఠిక పఠనం జపిస్తూ
హస్తిన మందిర ధ్యానంలో ఆమె !

అక్కడ కులమూ మతము ఒక్కటై దారుణాలకు తెగబడ్డాయ్
గుండెల్లో కొండల్లో నిప్పులు కురిపిస్తూ

ఒకవైపు కార్గిల్ సంబరాలు దేశంలో
జైజవాన్ అంటూ విజయ్ దివస్ లు
అక్కడే పోరాడిన వీరజవాను
కళ్ళేదుటే సతీ మాన వికృత్యం
జత్యహంకార హోమంలో నగ్నమై

మగధర్మ భారత పర్వంలో
మృగ క్రీడలు మళ్ళీ పురివిప్పినయ్
భారత దేహంపై
నెత్తుటి గాయాలై
కపోతంలా విలవిల
లాడుతూ...



భరతమాత మెడలో
నిన్నటి మణిహారం
నేడది
మా'రణమణి' పురమే
వల్లకాడై
నిస్సహాయంగా..
నిర్వేదంగా!!

**దాసన్నగారి కృష్ణమూర్తి**
**అనంతపురము**

## టమాటా ధర రూ.200

తిరుపతి, జూలై 31, :గత నెల రోజుల నుంచి దేశ వ్యాప్తంగా సామాన్యులకు భయపెడుతున్న అంశాల్లో టమాటా ఒకటి. వంటింటి సరుకు అయిన టమాటా రికార్డు ధరలు పలుకుతోంది. ఇప్పటికే కొందరు వంటకాలలో టమాటాను తగ్గించగా, కొందరు ఏకంగా టమాటా కొనడం మానేసే పరిస్థితి కనిపిస్తోంది. ఈ క్రమంలో ఏపీలో టమాటా రికార్డు ధర పలికింది. కిలో టమాటా ధర ఏకంగా రూ.196 నుంచి రూ.200కు చేరి సరికొత్త రికార్డులు క్రియేట్ చేసింది. ఏపీ, తెలంగాణలో కొందరు రైతులు నెల రోజుల వ్యవధిలో రెండు నుంచి మూడు కోట్ల రూపాయలు సంపాదించారు. అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె మార్కెట్‌లో రోజురోజుకూ టమాటా రికార్డు ధరలకు విక్రయాలు జరుగుతున్నాయి. ఇటీవల ఈ మార్కెట్లో నాణ్యమైన సరుకు కేజీకి రూ.168 పలకడం తెలిసిందే. తాజాగా శనివారం మార్కెట్లో కిలో టమాటా ధర ఏకంగా రూ.196 పలికింది. కొన్ని రోజుల కిందట నిపుణులు అంచనా వేసిన ధరలను టమాటా రీచ్ అయింది. దేశంలో ఇతర రాష్ట్రాల్లో టమాటా రూ.250 నుంచి రూ.300 చేరే అవకాశం ఉందని జులై తొలి వారంలో మార్కెట్ నిపుణుల అంచనా వేశారు. ధర దిగుతుందని ఆశలు పెంచుకున్న ఏపీ వాసులకు నిరాశే ఎదురైంది. రూ.170 కి చేరిన కేజీ టమాటా ధర తగ్గుతుందని భావించగా.. అనూహ్యంగా శనివారం రూ.200 వరకు పలికి టమాటా రైతులకు లాభాల పంట పండించింది. సామాన్యులకు మాత్రం కరెంట్ షాక్ కొట్టినంత పనవుతోంది. మదనపల్లె మార్కెట్‌కు 253 టన్నుల టమాటా వచ్చింది. ఇది చాలా తక్కువ మొత్తం సరుకు అని వ్యాపారులు తెలిపారు. ఈ క్రమంలో నాణ్యమైన టమాటా రకం మదనపల్లె మార్కెట్లో రూ.160 నుంచి రూ.196, ఆ తరువాత క్వాలిటీ టమాటా రూ.130 నుంచి రూ.160 వరకు రేటు పలికింది. రైతులు విక్రయించే 25 కేజీల టమాటా బాక్స్ ధర రూ.4500 నుంచి రూ. 4,900 మధ్య ఉందని మార్కెట్ వాళ్లు చెబుతున్నారు. దక్షిణాది నుంచి ఉత్తరాది రాష్ట్రాలకు మదనపల్లె మార్కెట్ నుంచి ఎగుమతి అవుతుంది. కర్ణాటకలోని మార్కెట్ లో సైతం టమాటా మంట ఇంకా తగ్గడం లేదు. ఆ ప్రభావం మదనపల్లె మార్కెట్ పై సైతం కనిపిస్తోంది. మార్కెట్ కు ఎక్కువ సరుకు రాకపోతే కేజీ టమాటా ధర రూ.200 నుంచి రూ.220 –రూ.250 చేరడం పెద్ద సమస్య కాదని తెలుస్తోంది.

## పదిలంగా ఓటు బ్యాంకు

విజయవాడ, జూలై 31,:నిజంగా కావాల్సి వస్తే అభివృద్ధి గురించి ఎంత మంది ఆలోచిస్తారు? ఐదు కోట్ల మంది ప్రజల్లో ఐదు లక్షల మంది ప్రజలైనా అభివృద్ధి కోసం ఒక్క క్షణమైనా మనసు పెడతారా? తమకు ప్రభుత్వం నుంచి వస్తున్నదేంటి? ప్రభుత్వం నుంచి తాము లబ్ది పొందుతుందన్నది ఎంత? అన్నదే ఎక్కువ మంది ఆలోచించి ఎన్నికల సమయంలో నిర్ణయం తీసుకుంటారు. సమర్థత, విజన్ ఉన్న నేతల అవసరాన్ని బహుకొద్ది మంది మాత్రమే గుర్తిస్తారు. అదే వచ్చే ఎన్నికలలోనూ జగన్ కు అనుకూలంగా మారుతుందన్న విశ్లేషణలు వినిపిపిస్తున్నాయి. నిజానికి జగన్ బిజినెస్ మ్యాన్ గా సక్సెస్ అయి రాజకీయాలలో ఎలా సక్సెస్ అవుతారో అని అందరూ అనుమానాలు వ్యక్తం చేశారు. పరిపాలన అనుభవం లేమితో జగన్ ఇబ్బంది పడతారని భావించిన వారు కూడా లేకపోలేదు. కాని జగన్ ముఖ్యమంత్రి అయిన వెంటనే రాటుతేలారు. సీఎం సీటుపై కూర్చున్న నాటి నుంచే వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం వ్యూహరచన చేస్తూనే ఉన్నారు. ప్రధానంగా ఓటు బ్యాంకును స్థిరపర్చుకునే ప్రయత్నంలోనే మూడేళ్లూ ఉన్నారు. జగన్ అనుకున్నట్లుగానే సంక్షేమ పథకాలు అమలులో రికార్డు సృష్టించారు. మూడున్నర లక్షల కుటుంబాలకు నేరుగా లబ్ది చేకూర్చారు. వివిధ పథకాల కింద ఒక్కొక్క ఇంటికి ఇప్పటి వరకూ రెండు లక్షల నుంచి పది లక్షల వరకూ లబ్ది చేకూరేలా పథకాలను ప్రజల చెంతకు చేర్చారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే ఈ పథకాలను రద్దు చేస్తారన్నది వాస్తవం. అందుకే ఈ మూడున్నర లక్షల కుటుంబాలు వైసీ?సీ వెంటనే ఉంటాయన్న అంచనా. మరోవైపు ఆర్టీసీని ప్రభుత్వ సంస్థగా మార్చారు. ఉద్యోగులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతో దాదాపు లక్షన్నర కుటుంబాలు జగన్ వెంటే నడుస్తారన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. చంద్రబాబు అధికారంలోకి వస్తే తిరిగి కార్పొరేషన్ గా మారిస్తే తమకు వచ్చే ఆ కొద్ది బెనిఫిట్ లు రావన్నది వారి అనుమానం. ఇక ఆరోగ్య శ్రీ కార్డులు, ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకాల కింద పేద, మధ్య తరగతి ప్రజలు లబ్ది పొందుతున్నారు. రానున్న రెండేళ్లలో మరింతగా సంక్షేమ పథకాలను జనంలోకి తీసుకెళ్లి మరోసారి అధికారాన్ని కైవసం చేసుకోవాలన్న ప్రయత్నంలో జగన్ ఉన్నారు. ప్రభుత్వ స్కూళ్లల్లో ఇంగ్లీష్ మీడియం పెట్టారు. ఇక ప్రభుత్వ ఉద్యోగులు కొంత అసంతృప్తితో ఉన్న మాట వాస్తవమే. అయితే చంద్రబాబు వచ్చినా తమకు ప్రత్యేకంగా ఒరిగేదేమీ లేదన్న ధోరణిలో వారున్నారని చెబుతున్నారు. జగన్ హయాంలో ప్రభుత్వ ఉద్యోగులు ఒక్క జీతభత్యాలు మినహా ఎలాంటి వత్తిడి లేకుండా విధులు నిర్వహించుకుంటున్నారు. అదే చంద్రబాబు వస్తే తిరిగి వత్తిడికి లోనవ్వాలని ప్రభుత్వ ఉద్యోగుల్లో అనేక మంది భావిస్తున్నారని కూడా వివిధ శాఖల ఉద్యోగుల మనోభావాలను బట్టి తెలుస్తుంది. మొత్తం మీద జగన్ కు కలసొచ్చే అంశాలను కాదని చంద్రబాబు గెలిచేందుకు ఎలాంటి వ్యూహాలు రచిస్తారన్నది వేచి చూడాల్సి ఉంది.

## నేతల మధ్య పెరుగుతున్న ఆగాధం

గుంటూరు, జూలై 31, :నియోజకవర్గాల్లో పార్టీ నేతల మధ్య వివాదాలను పరిష్కరించేందుకు వైఎస్ఆర్‌సీపీ నేతలు చేస్తున్న ప్రయత్నాల్లో ఘర్షణలు కూడా జరుగుతున్నాయి. పొన్నూరు నియోజకవర్గంలో ఉన్న పరిస్థితుల్ని చక్కదిద్దేందుకు ఐ ప్యాక్ సిబ్బందితో కలిసి రీజనల్ కోఆర్డినెటర్ మర్రి రాజశేఖర్ పార్టీ నేతలతో సమవేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే రోశయ్య వర్గంతో పాటు రావి వెంకటకరమణ వర్గం నేతలు కూడా హాజరయ్యారు. మధ్యలో ఇరు వర్గాల మధ్య మాటా మాటా పెరగడంతో. దాడులకు దిగారు. దీంతో ఐ ప్యాక్ సిబ్బంది..మర్రి రాజశేఖర్ ఆందోళనకు గురయ్యారు. పార్టీ సమావేశంలో అంతర్గతంగా చర్చించుకోవాల్సింది పోయి పరస్పర దాడులకు దిగడంపై. . మర్రి రాజశేఖర్ ఇరవురు నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లుగా తెలుస్తోంది. పార్టీ క్రమశిక్షణను దాటితే సహించేది లేదని.. పార్టీ హైకమాండ్ కు నివేదిక ఇచ్చి చర్యలకు సిఫారసు చేస్తానని హెచ్చరించారు. దాంతో పార్టీ నేతలు మళ్లీ తమ వాదన వినిపించేందుకు ప్రయత్నించారు. కిలారి రోశయ్య గత ఎన్నికల్లో చివరి క్షణంలో టిక్కెట్ తెచ్చుకున్నారు. వైసీపీ ఆవిర్భావం నుంచి రావి వెంకటరమణ వైసీపీలో పని చేసుకుంటున్నారు. 2014లో ఆయన పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2019లోనూ ఆయనే పోటీ చేస్తారని అనుకున్నారు కానీ.. సర్వేలు అనుకూలంగా రాలేదు. ఆ నియోజకవర్గంలో బలంగా ఉండే కాపు సామాజికవర్గం నుంచి నేతను నిలబెట్టాలనే ఆలోచనతో రావి వెంకటరమణను పక్కన పెట్టి.. ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అల్లుడు అయిన కిలారి రోశయ్యకు చాన్స్ ఇచ్చారు. ఆయన అనూహ్యంగా విజయం సాధించారు. అయితే వ్యక్తిగత ప్రవర్తన ఇతర కారణాల వల్ల ఆయనపై అసంతృప్తి పెరిగిపోయిందన్న అభిప్రాయం పార్టీలో ఉంది. కానీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లకు ..సీఎం జగన్ వద్ద చనువు ఉంది. అందుకే ఆయనకు వ్యతిరేకంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. అదే సమయంలో నియోజకవర్గంలో పార్టీకి నష్టం చేస్తున్నారని రావి వెంకటరమణపై ఫిర్యాదు చేశారు. కొన్నాళ్ల క్రితం ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. కానీ.. ఆయన అనుచర వర్గం మొత్తం.. త్వరలోనే నిజాలు తెలుసుకుంటారని.. రావి వెంకటరమణను మళ్లీ పార్టీలోకి ఆహ్వానించి టిక్కెట్ ఇస్తారని భావిస్తున్నారు. అందుకే పార్టీ సమావేశాలు ఎక్కడ జరిగినా తమ నేత వాయిస్ వినిపిస్తున్నారు.

## బీసీలను పెయిడ్ ఆర్టిస్టులు అనడాన్ని తీవ్రంగా ఖండించిన పట్టణ మరియు మండల బీసీ నాయకులు



పల్నాడు జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించిన పట్టణ మరియు మండల బీసీ సెల్ నాయకులు ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి తురక వీరస్వామి,పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వల్లెపు రామకృష్ణ,మండల పార్టీ కన్వీనర్ గండికోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో భాగంగా మొన్న ఒంగోలు వేదికగా నారా లోకేష్ ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని. ఆ కార్యక్రమానికి వేలాది సంఖ్యలో బీసీ కులాలు వారు హాజరవ్వడం,వైసీపీ ప్రభుత్వంలో బీసీలపై జరిగిన హత్యలు,అరాచకాలు గురించి లోకేష్ దగ్గర విన్నవించుకోవడం జరిగిందని,అది చూసి వైసిపి నాయకులు జీర్ణించుకోలేక యంపీ మోపిదేవి వెంకటరమణ,మంత్రి జోగి రమేష్ లు ఆ కార్యక్రమానికి వచ్చిన బీసీ కులాల వారిని పెయిడ్ ఆర్టిస్టులు అనడాన్ని తీవ్రంగా ఖండించారు. అధికార పార్టీ మదంతో బీసీ కులానికి చెందిన నువ్వు ఇలా మాట్లాడడం సరైన పద్ధతి కాదని తెలిపారు. రాష్ట్ర కుమ్మర శాలివాహన సాధికార సమితి నాయకులు నడికుడి వెంకటేశ్వరరావు,పల్నాడు జిల్లా వడ్డెర సాధికార సమితి కన్వీనర్ వేముల ఆంజనేయులు,పల్నాడు జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఉసిరికాయల అంకారావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుంచి బీసీ కులాలపై హత్యాలు,దాడులు,అత్యాచారాలు విపరీతంగా పెరిగాయని. నారా లోకేష్ ఆధ్వర్యంలో ఒంగోలు వేదికగా జరిగిన జయహో బీసీ కార్యక్రమానికి సభా అధ్యక్షత వహించిన బీసీ కులానికి చెందిన యాంకర్ ఉదయభాను పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్న వైసీపీ నాయకులను,వైసీపీ పేటీఎం బ్యాచ్ ని తీవ్రంగా ఖండించారు, రాష్ట్ర తొగటి వీర క్షత్రియ సాధికార సమితి నాయకులు బడిగుంచల వెంకటేశ్వర్లు,పల్నాడు జిల్లా గౌడ సాధికార సమితి నాయకులు యడవల్లి కొండలు,పిడుగురాళ్ల పట్టణ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి జమ్మిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ గురజాల నియోజకవర్గంలో బీసీ కులాలకు చెందిన ఎంతోమందిని ఈ వైసీపీ నాయకులు అధికార మదంతో పొట్టను పెట్టుకోవడం జరిగిందని. దాచేపల్లి మండలం నడికుడి గ్రామంలో వడ్డెర కులానికి చెందిన నీలకంఠ బాబుని,నరసరావుపేటలో కుమ్మర కులానికి చెందిన రామాంజనేయులుని,రేపల్లె నియోజకవర్గంలో అమర్నాథ్ గౌడ్ ని,మాచర్ల నియోజకవర్గంలో తోట చంద్రయ్యని అతి కిరాతకంగా హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. గురజాల నియోజకవర్గం టిడిపి ప్రధాన కార్యదర్శి చింతల అజయ్,తొగటి వీర క్షత్రియ సాధికార సమితి నాయకులు సాధం హనుమయ్య,పట్టణ బీసీ సెల్ సీనియర్ నాయకులు కుంచపు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం బీసీలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడంలో ప్రథమ స్థానంలో ఉందని. బీసీలకు 56 కార్పొరేషన్లు ఇచ్చామని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి ఏ కార్పొరేషన్ కి ఎంత నిధులు మంజూరు చేశారో చెప్పగలరా అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా,గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావుని అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంబీసీ సాధికార సమితి సభ్యులు బిజ్జిలి వెంకట్రావు, గురజాల నియోజకవర్గం బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఉసిరికాయల తిరుమలరావు,మాజీ కౌన్సిలర్ దేవళ్ళ రాంబాబు,పట్టణ బీసీ నాయకులు యడవల్లి శ్రీనివాసరావు,బండారు నాగేశ్వరరావు,ఉసిరికాల వీరస్వామి,చిన్న అగ్రహారం టిడిపి నాయకులు మండ్ల నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు

# మిడ్డే మీల్స్, శానిటేషన్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించండి




నూజివీడు, జూలై 31, ప్రజాపాలన ప్రతినిధి: ఏఐసిసిటియు అనుబంధ మిడ్డే మీల్స్ వర్కర్స్ యూనియన్, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ సంయుక్తముగా నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద తమ సమస్యలు పరిష్కరించాలని ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సంఘం జిల్లా రాష్ట్ర కమిటీ సభ్యులు వేముల బక్కయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కార్మికులుగా విధులు నిర్వహిస్తూ ఎన్నో ఆర్థిక కష్ట నష్టాలకు ఓర్చి అప్పులు చేసి విధులు నిర్వహిస్తా ఉంటే 2019 అధికారంలోకి వచ్చిన వైయస్సార్సీపి ప్రభుత్వం రేషనైజేషన్ పేరుతో పాఠశాలలు విలీనం చేయడం వల్ల ఉపాధి కోల్పోతున్న కార్మికులకు ఉపాధి భద్రత కల్పించాలని, కార్మికులుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలని, ప్రతినెల 5 వ తేదీ లోపు వేతనాలు బిల్లులు చెల్లించాలన్నారు. వేతనాలు సరిచేసుకొనుటకు మండల స్థాయిలోనే సెల్ ఏర్పాటు చేయాలని,మెనూ చార్జీలు 25 రూపాయలు ఇవ్వాలని, ధరల పెరుగుదలకు అనుగుణంగా బడ్జెట్ పెంచాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ప్రమాదానికి గురైన వారికి నష్ట పరిహార ఇవ్వాలని కోరారు. 12 నెలలకు వేతనాలు చెల్లించాలని కోరుతూ వేతనాలు కార్మికుల అకౌంట్లోనే జమ చేయాలన్నారు. పదవి విరమణ తర్వాత పదివేల రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, పేరెంట్స్ కమిటీలను రద్దు చేయాలని కోరుతూ రాజకీయ వేధింపులు ఆపాలన్నారు. 45, 46 లేబర్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని, సుప్రీంకోర్టు గ్యారేజ్ గార్డెన్స్ ప్రకారము కార్మికులకు 26 వేల రూపాయల జీతాలు చెల్లించాలని, 2017 నుండి 2019 వరకు శానిటేషన్ వర్కర్స్ జీతాలు బకాయాలు చెల్లించాలన్నారు. వర్కర్లను ఆయాలుగా మార్చడానికి రద్దు చేయాలని, ప్రసూతి నెలసరి సెలవులు మంజూరు చేయాలని, సంవత్సరానికి మూడు దపాలుగా కార్మికులకు వైద్య పరీక్షలు చేయించాలన్నారు. విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని, ఉద్యోగ విరమణ తర్వాత కార్మికుల 10 వేల రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలని తదితర డిమాండ్లతో సబ్ కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మట్టా లక్ష్మి తులసమ్మ, దారా ఏసమ్మ, జుజ్జువరపు వెలిసి పెద్దమ్మ, రాజబోయిన శశిరేఖ, కలపాల విజయలక్ష్మి, చౌటపల్లి అరుణ, రాణి మేకల రాములమ్మ, జల సూత్రం అనసూర్య, ఎస్కే ప్యారి, పల్లిపాము భవాని, శ్రీలక్ష్మి,గోరి, సుభాని, సుజాత,సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి లను అవమానిస్తే సహించేది లేదు: మాజీ జడ్పిటిసి అరికోటి పాల్ రాజు



నూజివీడు, జూలై 31, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలోని 14వ వార్డులో మండల మాజీ జడ్పిటిసి అరికోటి పాల్ రాజు ఆధ్వర్యంలో నిన్న జరిగిన సంఘటన మీద మండల దళిత నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏదైతే నిన్న 14వ వార్డు తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ గా ఉన్న బొడ్డు రాజు కొన్ని నెలల క్రితం ముద్రబోయిన వెంకటేశ్వరరావు సూచన మేరకు అతని ఆధ్వర్యంలో 11 మంది సభ్యులతో వార్డు కమిటీ నిర్వహించడం జరిగింది. ఏదో చిన్న చిన్న కారణాలు చూపి రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కమిటీని రద్దు చేసి కొత్త కమిటీని ఏర్పాటు చేయాలని వారు నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఈ విషయమై వార్డు ప్రెసిడెంట్ కి గాని, కమిటీ సభ్యులకి గాని ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కొత్త కమిటీ ఏర్పాటు చేయటంపై కమిటీ సభ్యులు, కమిటీ అధ్యక్షులు కొత్త కమిటీ ఏర్పాటు చేయుటకు వచ్చిన సభ్యులను నిలదీయడం జరిగిందని, ఆ సందర్భంగా తలపంటి రాజశేఖర్ అనే వ్యక్తి ఎస్సీ నాయకులపై దురుసుగా మాట్లాడటం జరిగింది. దీనికి క్షమాపణ చెప్పాలని, ఎస్సీ నాయకుల్ని అవమానిస్తే సహించేది లేదన్నారు. నూజివీడు నియోజకవర్గంలో ఎస్సీ ఓటర్లు 60 వేల మంది ఉన్నారని మేము తలుచుకుంటే ఏదైనా చేయగలమని వ్యాఖ్యానించారు. తలపంటి రాజశేఖర్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో దీన్ని మేము సీరియస్గా తీసుకుంటామని తెలియజేశారు. అదేవిధంగా తలపంటి రాజశేఖర్ నిన్న నూజివీడు నియోజకవర్గంలో ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అడుగుజాడల్లో నడిచే వ్యక్తులు మాత్రమే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు ...మిగతావారు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు కాదు అని మరొక వ్యాఖ్యతో నూజివీడు నియోజకవర్గంలో 1983 నుంచి ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను, నాయకులను అవమానపరిచే విధంగా మాట్లాడటం జరిగింది. ఈ వ్యాఖ్యలను ఎస్సీ నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా ఖండించడం జరిగింది దీనికి నూజివీడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండు చేశారు. ఈ కార్యక్రమానికి నూజివీడు టౌన్ 14వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొడ్డు రాజు, మండల ఎస్సీ నాయకులు మల్లవల్లి ఫకీర్, కోమారపు ఆందోని, సాయిల రమేష్, మారుమూడి దయాకర్, మారుమూడి అమృతరావు, కోమారపు దావీదు, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి తల్లులను మోసం చేసిన జగన్ రెడ్డి



నూజివీడు, జులై 31, ప్రజాపాలన ప్రతినిధి: పిల్లల చదువులకు ఏ పేదింటి తల్లి భయపడోద్దని ఎన్నికల సమయంలో పాదయాత్ర చేస్తూ హామీ ఇచ్చిన జగన్ రెడ్డి హామీని తుంగలో తొక్కారని నూజివీడు నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు యనమదల ఉషారాణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ రెడ్డి పాదయాత్ర సమయంలో పేదింటి తల్లులకు పిల్లలందరికి అమ్మఒడి ఇస్తానని హామీ ఇచ్చి,తర్వాత ఒక కుటుంబానికి ఒక విద్యార్థికే అని 42 లక్షల విద్యార్థులకు మొండి చేయి చూపి విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేశాడన్నారు. ఏలూరు పార్లమెంట్ తెలుగు మహిళా కార్యనిర్వాహణ కార్యదర్శి గోల్లు దుర్గాదేవితో కలసి నూజివీడు పట్టణం 13వ వార్డులో భవిష్యత్తుకు గ్యారెంటీ, మహాశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీటర్ నొక్కి అమ్మఒడి నిధులు మంజూరు చేశా అంటున్న కంస మామ ఎంతోకాలం అధికారంలో ఉండలేడన్నారు. చంద్రన్న అధికారంలోకి రాగానే తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి 15,000 ఇచ్చి వారి చదువులకు భరోసాగా నిలుస్తారన్నారు. ఇక గత ప్రభుత్వంలో ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ కింద వైద్య సేవలు అందించడంతోపాటు సీఎం రిలీఫ్ ఫండ్ కింద ప్రతి ఒక్కరికి నిధులను ఇచ్చామని ఒక్క నూజివీడు నియోజకవర్గంలోనే సుమారు 16 కోట్లు పైగా సీఎం రిలీఫ్ ఫండ్ కింద బాధితుల ఇంటికి వెళ్లి స్వయంగా నేనే అందించానన్నారు. మరి జగన్ రెడ్డి వైద్యం ఖర్చు వెయ్యి దాటితే ఆరోగ్యశ్రీ అమలు పరుస్తామని బిల్లులు చెల్లించకపోవడంతో ఆరోగ్యశ్రీ సేవలతో పాటు అనేక వైద్య సేవలు అందించడం లేదన్నారు. కోవిడ్ సమయంలో లక్షల కుటుంబాలు అప్పుల పాలైతే ఖర్చుతో కూడిన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్యశ్రీ పథకం కింద ఆస్పత్రులు నిరాకరించాయన్నారు. రైతు భరోసా పేరుతో ఈ రాష్ట్ర ప్రభుత్వం ధగా చేసిందన్నారు. ఎన్నికల ముందు 12,500 ఇస్తానన్న జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వాస్తవంగా 18,500 రూపాయలు రైతులకు ఇవ్వాల్సి ఉందన్నారు. అయితే కేంద్రం ఇచ్చిన 6,000 రూపాయలతో కలుపుకొని కేవలం 13,500 రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకున్నాడన్నారు. ఇక వడ్డీ లేని పంట రుణాలకు జగన్ రెడ్డి తిలోదకాలు ఇచ్చారన్నారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో మూడు లక్షల వరకు సున్నా వడ్డీ అమలు చేస్తే జగన్ రెడ్డి దాన్ని లక్షకు కుదించాడన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు జయలక్ష్మి, శివలక్ష్మి, బూర్ల పద్మా, శ్రీరామ జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం




మచిలీపట్నం టౌన్ జూలై 31 ప్రజా పాలన: మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పడంతో పాటు అక్కడ క్రైస్తవులకు రక్షణ కల్పించి, స్వేచ్ఛ కల్పించాలని, అక్కడి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కూడా జోక్యం చేసుకోని శాంతి నెలకొల్పాలని కోరుతూ మచిలీపట్నం పార్లమెంట్ స్థాయి పాస్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం కృష్ణాజిల్లా కలెక్టర్ కు సోమవారం వినతిపత్రం అందించారు.మణిపూర్ రాష్ట్రంలోని క్రైస్తవులకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. వైసిపి ఎమ్మెల్యే పేర్ని నాని, టిడిపి సీనియర్ నాయకులు కొనకళ్ళ జగన్నాథరావు బుల్లయ్య, తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్, పాలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ పెడన నియోజకవర్గం ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ తెలుగుదేశం పార్టీపామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ వరల కుమార్ రాజా, మాట్లాడుతూ,ఆర్టికల్ 370 పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన సమయంలో సైన్యాన్ని కాశ్మీర్ లో పెట్టి బిల్ పాస్ చేసిన ఈ ప్రభుత్వం...మణిపూర్ లో సైన్యాన్ని ఎందుకు పంపడం లేదు.ప్రభుత్వ పెద్దలు ఎందుకు నోరు మెదపడం లేదు...మణిపూర్ అనేది మన దేశం లో లేదా? కోర్టులు ఏమయ్యాయి ఎందుకు ప్రశ్నించడం లేదు? కళ్ళప్పగించి ఎందుకు చూస్తున్నాయి.ప్రజలు పిడికిలి పిగించి నిరసన కార్యక్రమాలు చేపట్టి మన భావాలను తెలువుదాం.వెంటనే కేంద్రం సైన్యాన్ని పంపి మణిపూర్ లోని పరిస్థితిలను అదుపులోకి తీసుకురావాలని, కోర్టులు




ఫాస్ట్రాక్ లు పెట్టి న్యాయాన్ని చేయాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో ఐఆర్ఈఎఫ్ అధినేత బిషప్ ఇమ్మానుయేలు రెబ్బా, గుడిసేవ ప్రదీప్, నాగిశెట్టి డాని, కొండేటి రాజేష్, కొండేటి డానియల్ రాజు, తాత జకరయ్య, ఉజ్జీవం, మండలి కిరణ్, కోట ప్రసాద్, డిఎస్ విజయ్ కుమార్, మోపిదేవి ఇష్మాయేల్, చల్లపల్లి మరియ కుమార్, సుదర్శన్ మోజెస్ కనగాల, పి.సాల్మన్ రాజు,కన్వీనర్ మేక విజయ రాజు , స్వామినాదం, ఇతర నాయకులు పాల్గొన్నారు,మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని అన్ని డినామినేషన్స్ చెందిన పాస్టర్లు, ఉపదేశలు, విశ్వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్‌కు లభిస్తున్న జనాదరణ చూడలేకే వైసిపి నేతల ప్రేలాపన




చీరాల, జూలై 31, ప్రజాపాలన : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత లోకేష్ తలపెట్టిన యువ గళం పాదయాత్రలో, లోకేష్ కు లభిస్తున్న విశేష జనాదరణ చూడలేకే, వైసీపీ నేతలు యువ గళం పాదయాత్రలో పాల్గొంటున్న వారిని పెయిడ్ ఆర్టిస్టులు అంటూ, ప్రేలాపనలు పేలుతున్నారని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు కౌతవరపు జనార్ధన్, టిడిపి పట్టణ అధ్యక్షులు గజ వల్లి శ్రీనివాసరావు లు అన్నారు. యువగళం పాదయాత్రలో పాల్గొన్న వారిని, పెయిడ్ ఆర్టిస్టులు అని హేళన చేస్తున్న వైసీపీ రాజకీయ పెయి డ్ ఆర్టిస్టుల వైఖరిని ఖండిస్తూ,చీరాల గడియారస్తంభం సెంటర్లోని పూలే విగ్రహం ముందు, తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి ఎం.ఎం.కొండయ్య నాయకత్వంలో, టిడిపి నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ, రాజధాని లేని రాష్ట్రంగా మన రాష్ట్రాన్ని చేసిన ఘనత దక్కించుకోవడమే కాకుండా, దేశంలో బాగా డబ్బున్న ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేరు పొందారని ఎద్దేవా చేశారు. యువతకు ఉద్యోగాలు లేవు, ఉపాధిలేదు, రాష్ట్రం అప్పులపాలు అయిపోయిందన్నారు. స్త్రీలకు భద్రత కరు వైందని, పార్లమెంట్ సాక్షిగా కనిపించకుండా పోయిన మహిళల సంఖ్య, ఇరవై తొమ్మిది వేలు అని ప్రకటించినా, అది అబద్ధం అని చెప్పడం వైసిపి నేతలకే చెల్లిందన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణాధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, కౌతవరపు జనార్దన్ లతో పాటు, పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేటపాలెం తహసీల్దార్ లౌక్యంతో సద్దుమణిగిన ఉద్రిక్తత




వేటపాలెం, జూలై 31, ప్రజాపాలన : సొన భూముల పూడ్చివేతకు సిద్ధమైన విషయమై చెలరేగిన ఉద్రిక్తత, వేటపాలెం తహసీల్దార్ అశోక్ వర్ధన్, లౌక్యం గా వ్యవహరించడంతో సద్దు మణిగింది. వేటపాలెం మండలం చల్లారెడ్డి పాలెం పంచాయతీ పరిధిలోని నాయనపల్లిలో, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి వర్గీయులు, పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ కి సంబంధించి సొన భూములను పూడ్చివేసేందుకు, జెసిబి లు తెప్పించారని, స్థానిక రైతుల నుండి సమాచారం అందుకున్న వైసిపి పర్చూరు ఇంచార్జ్, చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ వెంటనే అక్కడకు చేరుకున్నారు.దీంతో ఉద్రిక్తతా వాతావరణం నెలకొనడంతో, భారీ సంఖ్యలో పోలీసులు మోహరించారు. సొనలను పరిర క్షించాల్సిన బాధ్యత రెవెన్యూ శాఖదని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు, సొన భూములను ఇళ్ల పట్టాల కింద ఇచ్చేందుకు అవకాశం లేదని, మీరెందుకు పట్టించుకోరని మాజీఎమ్మెల్యే ఆమంచి, రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. గతంలోనే అక్కడ చాలామందికి ఇళ్ల పట్టాలు ఇచ్చి నా కూడా పొజిషన్ చూపించలేదన్నారు. లౌక్యంగా వ్యవహరించిన వేటపాలెం తహసీల్దార్ అశోక్‌వర్ధన్, కోర్టు ఉత్తర్వుల మేరకు, ఇళ్ల పట్టాల లబ్ధిదారులకు వారం రోజుల్లో పొజిషన్ చూపిస్తామని, సొనభూములపై ఆధారపడిన రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తామని, మాజీఎమ్మెల్యే ఆమంచికి, సర్ది చెప్పడంతో ఉద్రిక్తత సద్దుమణిగింది. ఓ ప్రక్క ఎమ్మెల్యే వర్గీయులు, మరో ప్రక్క మాజీ ఎమ్మెల్యే వర్గీయులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో, ఎప్పుడు ఏం జరుగుతుందో అని, ఆందోళన చెందిన పోలీసులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన సి.ఆర్. మీడియా అకాడమి చైర్మన్ కొమ్మినేని



కడప ప్రజాపాలన ప్రతినిధి: జిల్లా రెండో రోజు పర్యటన లో భాగంగా "పులివెందుల" పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు సోమవారం పరిశీలించారు. పులివెందుల మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ స్వయంగా పట్టణ అభివృద్ధి పనుల్ని కొమ్మినేనికి వివరించారు.పట్టణంలో ఎన్.ఎస్. ఎల్ టెక్సటైల్స్ పరిశ్రమకు ఎదురుగా వున్న స్థలంలో 800మంది పేదలకు ఇళ్ళు నిర్మించి ఇస్తున్నామని, ఇది జగనన్న కాలనీగ రూపుదిద్దుకంటోందని మున్సిపల్ చైర్మన్ వివరించారు. కాలనీలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలతోపాటు, పాఠశాలలు, పార్కులు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ యేడాది డిసెంబరు లోపు కాలనీ నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. ఒక్కొక్క కుటుంబానికి 1.75 సెంట్లు ఇంటికోసం ఇచ్చామన్నారు. ఈ కాలనీ పూర్తి అయిన తరువాత తమ పట్టణంలో ఇల్లు లేదనే. వారే వుండరని వివరించారు. పట్టణంలో ఆర్.టి.సి బస్ స్టాండ్ ను పూర్తి స్థాయిలో ఆధునికరించామని, పాత బస్ స్టాండు స్థలంలో 5 థియేటర్ లు మాల్ తో కూడిన " సిటీ సెంట్రల్" నిర్మించనున్నామని, ఆయన తెలిపారు. అభివృద్ధి పరచిన జె.ఎన్.టి యూనివర్సిటీ ని, పశు పిండోత్పత్తి పరిశోధన సంస్థ, ప్రకృతి వ్యవసాయ క్షేత్ర పరిశోధన సంస్థను, బ్రిటీష్ కాలంనాటి "రాణిగారి తోపు" ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దుతున్న "నగర వనాన్ని", సుమారు 10 ఎకరాల వైశాల్యం లో తీర్చి దిద్దుతున్న క్రికెట్ స్టేడియంను కొమ్మినేనితో కలిసి మున్సిపల్ చైర్మన్ సందర్శించి పనుల తీరుతెన్నులు తెలుసుకున్నారు.పులివెందుల పట్టణంలో 1700 కోట్ల ఖర్చుతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని,వీటన్నింటినీ ఈ యేడాది డిసెంబరు నాటికి పూర్తి చేసి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన రెడ్డి చేతుల మీదుగా ప్రారంభింప చేస్తామని మున్సిపల్ చైర్మన్ కొమ్మినేనికి వివరించారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం


**మంగళవారం 01, ఆగష్టు 2023**

# ఆర్భాటపు 'చితి'పై ఓ చీతా!

ఎక్కడో తొమ్మిది వేల కిలోమీటర్ల దూరంలో ఆఫ్రికా అడవుల్లో కొన్ని చిరుతలు వాటి మానాన అవి బతుకుతున్నాయి. అయితే, పబ్లిసిటీ కోసం తెగ ఆరాటపడే ప్రధాని మోదీ.. వాటిని తీసుకొచ్చి ఇక్కడి కునో పార్కులో పడేశారు. చీతాలను విడిచిపెడుతూ ఫొటోలకు ఫోజులిస్తూ నానా హంగామా చేశారు. అయితే, వాటి ఆవాసానికి ఎంతో భిన్నమైన ఇక్కడి వాతావరణాన్ని తట్టుకోలేని ఆ మూగజీవాలు ఒకదాని తర్వాత ఒకటి తనువు చాలిస్తున్నాయి. అయితే, చీతాలను తెచ్చినప్పుడు సందడి చేసిన మోదీ.. ఇప్పుడు అవి చచ్చిపోతున్నప్పుడు నోరు మెదపట్లేదు. ప్రచారం కోసం ప్రధాని చూపిన అత్యుత్సాహం కారణంగా చీతాలు ఎలాంటి బాధను అనుభవించాయో ఓ చీతా, స్వగతంగా చెప్తే.. బహూశా ఇలాగే ఉంటుందేమో.. నా పేరు సూరజ్. పేపర్లో చదివే ఉంటారు గా.. కునో నేషనల్ పార్క్‌లో ఈ నెల 14న చనిపోయిన చిరుతను నేనే. ఆఫ్రికా నుంచి నన్ను కునోకు తీసుకొచ్చారు. విమానంలో జర్నీ. సెలబ్రిటీ ట్రీట్‌మెంట్. 'ఆహా.. ఏమి నా రాజభోగం' అని మనసులోనే అనుకున్నా. అయితే, నా బతుకు ఎంత దుర్భరంగా ముగియబోతుందోనన్న విషయం ఇక్కడికి వచ్చిన మొదటిరోజే నాకు అర్థమైంది. జంతు ప్రేమికులు అడ్డుకున్నారు: ఇండియాకు విమానంలో వెళ్తున్నానన్న ఆనందం ఒకపక్క ఉన్నప్పటికీ.. ఆఫ్రికా వైల్డ్‌లైఫ్ పార్కులో నా కుటుంబం, నేస్తాలతో నేను గడిపిన క్షణాలు, మా సంరక్షకుడు విన్సెంట్ వాన్‌డర్ నాపై చూపించిన ప్రేమ, ఆదరణ గుర్తొచ్చి ఎంతో బాధపడ్డా. నన్ను కునోకు తరలించడానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఒప్పుకున్నప్పుడు అక్కడి జంతు ప్రేమికులు అడ్డుచెప్పారు. కునోలోని జీవావరణం మాకు ఎంతమాత్రం తగినదికాదని, అది మా మరణానికే దారితీయొచ్చని నిరసన వ్యక్తం చేశారు. అప్పుడు వాళ్లు అలా ఎందుకు వ్యతిరేకించారో.. నాకు ఇక్కడికి వచ్చాకే అర్థమయింది. ఏదైతేనేం.. మోదీ దౌత్యం మేరకు నాతో కలిపి మరో ఎనిమిది చీతాలను ఆఫ్రికా ప్రభుత్వం భారత్‌కు పంపించింది.రాగానే కష్టాలు మొదలు: అది ఫిబ్రవరి 18. విమానంలో దాదాపు 17 గంటల ప్రయాణం. మధ్యప్రదేశ్‌లోని కునో పార్క్‌కు రాగానే.. ఫొటోలు, వీడియోలతో గొప్ప వేడుకగా అనిపించింది. ప్రధాని నరేంద్ర మోదీ మమ్మల్ని కునో పార్క్‌లోకి పంపిస్తూ విజయ సంకేతాలు చూపించారు. ఫొటోలకు ఫోజిచ్చారు. 'ఆహా.. ఎంత బాగుంది కదా!' అనుకొన్నా. ఆ తర్వాతే అసలు విషయాలు బోధపడ్డాయి. వచ్చీ రాగానే, ఇక్కడి వాతావరణం నాకు అసౌకర్యంగా అనిపించింది. మా కదలికలను కనిపెట్టడానికి మెడలో కట్టిన రేడియో కాలర్లు, చుట్టూ నిఘా కెమెరాలు, వాతావరణంలో మార్పు, నిర్బంధించినట్టు తక్కువ పరిధిలో మాత్రమే తిరిగేలా ఉన్న ఆవరణ.. ఇలా నా ఇబ్బందులు క్రమంగా పెరుగసాగాయి.మరణ మృదంగం మొదలు..: నాతోటి స్నేహితులకు కూడా దాదాపుగా ఇవే పెద్ద సమస్యలుగా పరిణమించాయి. దీంతో కునో వాతావరణానికి అలవాటు పడలేక మార్చి 27న 'సాషా' మూత్రపిండాల సమస్యతో చనిపోయాడు. ఆ మరుసటి నెల 24న 'ఉదయ్' గుండె, ఊపిరితిత్తుల సమస్యతో దూరమయ్యాడు. మే 9న 'దక్ష' మగ చీతాలతో సంభోగం చేస్తూ గాయాలపాలై మరణించింది. ఆ తర్వాత 'జ్వాలా' పిల్లలైన మూడు చీతా కూనలు వరుసగా మరణించాయి. ఈ నెల 11న మెడలోని రేడియో కాలర్ గాయాల కారణంగా ఇన్ఫెక్షన్ సోకి 'తేజస్' చనిపోయాడు. ఇలా వరుసగా చీతాలు మరణిస్తుండటంతో నేను ఎంతో భయపడిపోయా. ఆఫ్రికాలో ఇన్నేండ్లూ నాతో కలిసి ఏంచక్కా ఆడుకొన్న నా నేస్తాలు.. ఎందుకు ఇలా చనిపోతున్నాయో నాకేం అర్థం కావట్లేదు. అప్పటికే, నా ఆరోగ్యం కూడా క్షీణిస్తూ రాసాగింది. ముందుకంటే చాలా బలహీనపడినట్టు అర్థమయింది. ఆందోళనలు షురూ..: ఐదు నెలల్లోనే ఏడు చీతాలు మరణించడంపై జంతుప్రేమికుల్లో ఆందోళన మొదలైంది. సౌకర్యంగా లేని జీవావరణ ప్రదేశం, రేడియో కాలర్లు అమర్చడం, సంతానం కోసం చీతాలను బలవంతంగా దగ్గరకు చేర్చడం, వాతావరణంలో మార్పు, గతంలో ఆఫ్రికా చీతాలను సంరక్షించిన అనుభవం నిర్వాహకులకు లేకపోవడం తదితర కారణాల వల్లే చీతాలు మరణిస్తున్నట్టు నిపుణులు చెప్పారు. వెంటనే మమ్మల్ని వేరే ప్రాంతాలకు తరలించాలని కేంద్రానికి సూచించారు. నిపుణులు చెప్పిన కారణాలు ముమ్మాటికీ నిజం. ఆఫ్రికాలో నివసించే మా వంటి చీతాల ప్రాదేశిక జీవావరణం విశాలంగా ఉండాలి. ఒక్కో చీతా సంచారానికి కనీసం 100 చదరపు కిలోమీటర్ల పరిధి అవసరం. అయితే కునో పార్కులో మా 8 చీతాలతో పాటు అంతకుముందు తీసుకొచ్చిన పది చీతాలతో కలిపి మొత్తం 18 చీతాలకు 1800 చదరపు కిలోమీటర్ల పరిధి కావాలి. కానీ, 487 కిలోమీటర్ల పరిధినే కేటాయించారు. ఇదెంత అన్యాయం? ఇలాంటి జైలు లాంటి పార్కులో మేం ఎలా ఉంటాం? ఇక, చీతాల సంతానాన్ని వృద్ధి చేయాలన్న లక్ష్యంతో బలవంతంగా మగ చీతాలతో ఆడ చీతాలను ప్రారంభంలోనే ఉంచడం ఎంతవరకు సరైన చర్య అనిపించుకొంటుంది? అసలే, ఈ వాతావరణానికి అలవాటుపడలేని 'దక్ష'.. ఈ చర్యతో గాయాలపాలై ప్రాణాలు విడిచిపెట్టింది. కునోలోని స్థలం చాలకపోవడంతో, నా మిత్రుడు 'ఒబాన్' పార్కు నుంచి సమీప గ్రామాల్లోకి పారిపోయాడు. అయినప్పటికీ, మా బాధను అధికారులు అర్థం చేసుకోలేకపోయారు. ఇక, రేడియో కాలర్లు కారణంగా ఇన్‌ఫెక్షన్లు అవుతున్నా.. నిర్వాహకులు ఏ మాత్రం పట్టించుకోలేదు.కేంద్రానిది ప్రచార యావ: చీతాల వరుస మరణాలను కేంద్రం అస్సలు పట్టించుకోలేదు. వారికి ప్రచార ఆర్భాటంపై ఉన్న యావ.. మా ప్రాణాలపై లేదు. అందుకే, ప్రెస్టేజ్‌కు సంబంధించి ఆలోచించాల్సిన సమయం ఇది కాదని, చీతాలను వేరేచోటుకు తరలించే ప్రక్రియ మొదలుపెట్టాలంటూ దేశ అత్యున్నత న్యాయస్థానం కూడా మొట్టికాయలు వేసినా బీజేపీ ప్రభుత్వం ఏ మాత్రం చలించలేదు. కేంద్రం నిర్లక్ష వైఖరిపై విపక్షాలు మండిపడ్డా వినిపించుకోవట్లేదు. కునో నుంచి మరోచోటుకు చీతాలను తరలించే ఆలోచన లేదని కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్ తేల్చిచెప్పడమే దీనికి నిదర్శనం. ఇక, ఇవన్నీ చూశాక.. నేను కూడా బతకడం కష్టమేనని నాకు అర్థమయింది. అప్పటికే, మెడ గాయం ఇన్ఫెక్షన్‌గా మారింది. ఊపిరి తీసుకోవడం కష్టమైంది. అలా నా కండ్లు క్రమంగా మూతబడ్డాయి. ఇంతలో నా మనసులో ఓ ప్రశ్న..అది కూడా మోదీకే..అయ్యా.. ఎక్కడో ఆఫ్రికా అడవుల్లో ఎంతో చక్కగా నా కుటుంబసభ్యులతో ఉండే నన్ను.. ఇక్కడికి తీసుకొచ్చి చితి పేర్చమని మిమ్మల్ని అడిగానా.. చెప్పండి? ఇక, సెలవు..!

# వాస్తవికత లోపించిన విధానాలు

ప్రధాని మోదీ ఈ మధ్య తన అమెరికా పర్యటనలో అధ్యక్షుడు బైడెన్‌తో చర్చల సందర్భంగా, వేరే సందర్భాల్లోనూ భారతదేశంలో అమెరికా పెట్టుబడుల అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. ఈ విషయంలో ఇప్పటికే దేశీయంగా 2014, సెప్టెంబర్‌లో ఆవిష్కరించిన 'మేకిన్ ఇండియా'తో పాటుగా, దాని కొనసాగింపుగా గత 2, 3 సంవత్సరాల నుంచి ప్రారంభించిన పీఎల్ఐ (ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు) పథకంపైన ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆశలు పెట్టుకున్నది.ఇక, మానవ వనరుల నిపుణతల విషయంలో మనం చాలా బలహీనంగా ఉన్నాం. ఈ దిశగా స్కిల్ ఇండియా వంటి కార్యక్రమాలు వచ్చినా, అవి ఇప్పటికి కూడా పెద్దగా ఫలితాలను చూపలేక పోతున్నాయి. ప్రస్తుతం కొత్తగా ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో నిపుణుల శిక్షణకు కృషిచేసే ప్రయత్నాలు మొదలవుతున్నాయి. కనీసం కేవలం విదేశాల నుంచి దిగుమతి చేసుకొన్న విడిభాగాల అసెంబ్లింగ్ మాత్రమేనని, పూర్తిస్థాయి దేశీయ ఉత్పత్తి కాదనే విమర్శలున్నాయి. అలాగే, నేటి వరకు పీఎల్ఐ పథకం ఆశించిన స్థాయిలో ఉపాధి కల్పన దిశగా సాధించింది కూడా పెద్దగా ఏమీ లేదనే విమర్శలూ ఉన్నాయి.మరి, ఈ పరిస్థితికి కారణాలేమిటి? మనం మన దేశీయ సరుకు ఉత్పత్తిరంగాన్ని ఎందుకు ముందుకు తీసుకువెళ్లలేకపోతున్నాం? దీనికి కారణాలనేకం. ముఖ్యంగా మోదీ ప్రధాని అయిన తర్వాత మేకిన్ ఇండియా కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ, ప్రస్తావించిన భారతదేశం తాలూకు మూడు ప్రధాన బలాలుగా చెప్పుకున్నవాటిలో 1. దేశీయ డిమాండ్, 2. ప్రజాస్వామిక దేశం కావటం, 3. ప్రపంచంలోనే యువజనులు అత్యధికంగా ఉన్న దేశం కావడం అనేవి ఉన్నాయి. దేశంలో పారిశ్రామిక ప్రభావితమయ్యాయి. నిరుద్యోగం పెరగడం, వేతనాల పతనం, ధరల పెరుగుదల వంటివన్నీ కూడా నగర ప్రాంతాల ప్రజల కొనుగోలు శక్తి పతనం వెనుక ఉన్నాయి. ఈ కారణాల చేతనే నేడు దేశీయంగా డిమాండ్ భారీగా పతనమవుతున్నది. ఈ క్రమంలోనే, టోకు ధరల సూచి జూన్ 2023 నాటికి మూడు నెలలుగా అధోముఖంగా సాగుతున్నది. ఫలితంగా 4.12 శాతం పతనంతో జూన్‌లో టోకు ధరల సూచి ఎనిమిదేండ్ల కనిష్ఠ స్థాయిలో ఉన్నది. సరుకులకు, సేవలకు డిమాండ్ పతనం వల్ల వాటి ధరలు పడిపోతున్నాయి. రానున్న రోజుల్లో టోకు ధరల సూచిలో కనపడుతున్న ఈ 'ప్రతికూల ద్రవ్యోల్బణం' అనేది, రిటైల్ ద్రవ్యోల్బణంలో కూడా కనపడే అవకాశమే అధికం. అంటే, సామాన్య జనం కొనుగోళ్ల స్థాయిలో కూడా మరింతగా దిగజారుదు సంభవించి – అది ద్రవ్యోల్బణం ప్రతికూల దిశగా (మైనస్‌లోకి) వెళ్లే ప్రమాదం కూడా ఉన్నది. ఇది అధిక




ఈ శిక్షణలు అయినా తానెక్కే రైలు జీవితకాలం లేటు అన్నట్టుగా ఉండవని ఆశిద్దాం! మూడోది యువజనులు అధికంగా ఉండటం. ఇది మన దేశానికి వరంగా ఉండాలంటే వారికి మనం తగిన ఉపాధిని కల్పించగలగాలి. దానికిగాను వారందరికీ తగిన నిపుణతలూ, విద్యను అందించగల పరిస్థితి ఉండాలి. కానీ దురదృష్టవశాత్తు నేడు అది లోపించింది.వాస్తవ పరిస్థితులను గమనిస్తే అటు 'మేకిన్ ఇండియా'లో కానీ, ఇటు 'పీఎల్ఐ'లో కానీ నేటివరకు ఆశించినంత ఫలితాల్లేవు. 2023 ఆర్థిక సంవత్సర కాలంలో దేశంలోకి వస్తున్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 2022తో పోలిస్తే 22 శాతం తగ్గాయి. అలాగే దేశ స్థూల జాతీయోత్పత్తిలో సరుకు ఉత్పత్తిరంగం తాలూకు వాటాను కనీసం 25 శాతానికి చేర్చాలన్న ఆశలు కూడా ఇప్పటివరకు అడియాసలుగానే మిగిలిపోయాయి. నిజానికి, కొవిడ్ అనంతర కాలంలో దేశంలోని చిన్న, మధ్యతరహా పరిశ్రమలు భారీగా దెబ్బతినడంతో కోట్లాది మంది నగర ప్రాంత కార్మికులు, తిరిగి గ్రామీణ వ్యవసాయంపై ఆధారపడటం పెరిగింది. ఫలితంగా, ప్రస్తుతం దేశ స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయం వాటా కాస్త పెరిగింది. ఇది కచ్చితంగా తిరోగమనమే. ఎందుచేతనంటే, వ్యవసాయ రంగంలో ఇప్పటికే అవసరానికి మించిన స్థాయిలో దేశీయ మానవ వనరులు కేంద్రీకృతమై ఉన్నాయి. ఇతరేతర ఆర్థిక రంగాల్లో ఉపాధిని పొందే అవకాశాలు రాక, లేక కోటానుకోట్ల మంది నేడు వ్యవసాయ రంగంలోనే చిక్కుకొని ఉండిపోయారు. ఈ పరిస్థితిని మార్చగలగడంలో అటు 'మేక్ ఇన్ ఇండియా' కానీ, ఇటు 'పీఎల్ఐ' కానీ పెద్దగా ఫలితాలను సాధించలేదు.పీఎల్ఐ కింద ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు ప్రధానంగా 14 రంగాలను ఎంపిక చేశారు. వాటిలో ఎలక్ట్రానిక్స్ రంగం, ఫార్మా రంగం వంటి కొద్దిపాటి రంగాల్లో మాత్రమే ఈ పథకం కొంత ప్రభావాన్ని చూపగలిగింది. ఆ మేరకు దేశం నుంచి మొబైల్ ఫోన్ల ఎగుమతుల వంటివి భారీగా పెరిగాయి. కానీ, ప్రస్తుతం దేశంలో మొబైల్ తయారీరంగంలో జరుగుతోంది– ఎదుగుదలకు ఈ మూడు అంశాలను ప్రధాన ఇతివృత్తంగా లేదా మన బలంగా మోదీ భావించారు. మరి, ఈ లెక్కన 2014లో ప్రకటించిన మేకిన్ ఇండియా అనంతరం – ఈ మూడు అనుకూలతలతో, భారత్ పారిశ్రామికంగా గణనీయంగా పురోగమించి ఉండవలసింది. కానీ అది జరగలేదు. పారిశ్రామిక ప్రగతి ఇప్పటికీ మనకు ఎండమావిగానే మిగిలిపోయింది. దీనికి కారణాలేమిటి?మొదటగా, పైన పేర్కొన్న మూడు అనుకూలతల్లో ఒకటైన దేశీయ డిమాండ్‌ను చూద్దాం. డిమాండ్ అనేది ప్రధానంగా ప్రజల ఆదాయాలు. తద్వారా వారి కొనుగోలు శక్తిపై ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం మన దేశంలో లోపించింది ఇదే. ఉదాహరణకు దేశంలోని అత్యధిక శాతం జనాభా అయిన రైతాంగ కుటుంబాల నెలవారీ సగటు ఆదాయం ఇప్పటికీ రూ.10,218 మాత్రమే ఉన్నది. ఈ మొత్తం దేశీయ తలసరి ఆదాయం కంటే కూడా తక్కువగానే ఉన్నది. అంటే సగటున ఐదుగురు సభ్యులున్న దేశీయ రైతువారీ కుటుంబాల ఆదాయాలు అతి తక్కువ స్థాయిలో ఉన్నాయి. ఈ ఆదాయంలో కూడా సింహభాగం, సాగుబడి నుంచి కాక ఇతరేతర (పశు పోషణ, కూలీ పనులకు వెళ్లడం తదితర) ఆదాయ మార్గాలపై ఆధారపడి ఉన్నది.కాగా, ప్రస్తుతం తాజా గణాంకాల ప్రకారం సుమారు 16 నెలలకు పైగా గ్రామీణ ప్రాంతాల్లోని పేద జనాల వేతనాలు (మార్చి 31, 2023 గణాంకాలు) కుంచించుకు పోతున్నాయి. దీనికి ఒక ప్రధాన కారణం ఒకప్రక్కన గ్రామీణ పేదల వేతనాలలో పెరుగుదల లేకపోవడం, మరోప్రక్క ద్రవ్యోల్బణం వారి కొనుగోలు శక్తిని తీవ్రంగా ప్రభావితం చేస్తూ ఉండటం. ఈ సందర్భంలోనే, జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఇస్తున్న కూలీ డబ్బు దేశీయ కనీస వేతనం కంటే తక్కువ స్థాయిలో ఉండటాన్ని కూడా గమనించవచ్చు.దేశంలోని నగర ప్రాంత జనాభా ఆదాయాలు కూడా కొవిడ్ అనంతర కాలంలో తీవ్రంగా ద్రవ్యోల్బణం కంటే కూడా ప్రమాదకరమైన పరిస్థి తి. ఈ స్థితిలో దేశీయ డిమాండ్ అనేది, దేశంలో పారిశ్రామిక ప్రగతికి ఊతాన్నిచ్చేదిగా ఉండజాలదు.ఇక మోదీ ప్రస్తావించిన రెండవ అంశం, మన దేశం ప్రజాస్వామ్య దేశం కావడం. ఈ అంశం ప్రాతిపదికనే, ప్రధానంగా నేడు అమెరికా వంటి పాశ్చాత్య ధనిక దేశాలు చైనాలో కేంద్రీకృతమై ఉన్న సరుకు ఉత్పత్తి రంగంలోని గణనీయమైన భాగాన్ని 'చైనా ప్లస్ వన్' పేరిట భారతదేశం వంటి దేశాలకు మళ్లించాలని కోరుకుంటున్నాయి. పాశ్చాత్య దేశాల ఈ విధానం, మన దేశంలో పారిశ్రామికీకరణకు కలిసి వస్తుందనేది మన ప్రభుత్వ అంచనా. అయితే, ఇప్పటివరకు 'చైనా ప్లస్ వన్'లోని ప్లస్ వన్‌గా అంటే, చైనా నుంచి తరలివెళ్లే పరిశ్రమలను ఆకట్టుకోవడంలో మనం పెద్దగా విజయవంతం కాలేదు. ఆ దిశగా మనకు వియెత్నాం వంటి దేశాల నుంచి బలమైన పోటీ వస్తున్నది. అలాగే, నేడు మనం పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్న అమెరికా వంటి దేశాల్లో కూడా పరిస్థితులు మారుతున్నాయి. ఆ దేశంలో నేడు పారిశ్రామిక సంస్థలకు కొత్త పారిశ్రామిక పెట్టుబడులకు భారీగా ప్రోత్సాహకాలను ఇస్తున్నారు.అమెరికా ప్రభుత్వం, గతంలోని మార్కెట్ ఆధారిత విధానాల స్థానంలో నేడు – ప్రభుత్వ ప్రోత్సాహకాలూ, పారిశ్రామిక విధానాల ప్రాతిపదికన దేశంలో పారిశ్రామికరంగానికి తిరిగి ఊపిరులూదే ప్రయత్నం చేస్తున్నది. ఈక్రమంలోనే.. యూరప్ దేశాల నుంచి కూడా పెద్ద ఎత్తున పరిశ్రమలు అమెరికాకు తరలిపోయే పరిస్థితి ఏర్పడుతున్నది. ఫలితంగా, ఈ స్థితిని తట్టుకోగలిగేందుకు గాను అమెరికాకు ధీటుగా తమ దేశీయ పరిశ్రమలకు ప్రోత్సాహకాలను ఇచ్చుకునే ప్రయత్నాలను యూరోపియన్ యూనియన్ దేశాలు చేస్తున్నాయి. అదీ కథ!కాబట్టి మనది ప్రజాస్వామ్య దేశమా కాదా అన్నది పెట్టుబడులను ఆకట్టుకోవడంలో ప్రస్తుతం ప్రశ్న కాదు. అసలు ప్రశ్నలల్లా నేటి పోటీ ప్రపంచంలో పెట్టుబడుల కోసం ఇతర దేశాలకు ధీటుగా మన దేశం రాయితీలను ఇవ్వగలదా? మౌలిక సదుపాయాలను సమకూర్చగలదా? అలాగే, నిపుణులైన కార్మికులను, ఉద్యోగులను పారిశ్రామిక రంగానికి అందుబాటులో ఉంచగలదా? అనేవి మాత్రమే. ఈ విషయంలో చూస్తే మౌలిక సదుపాయాల కల్పనలో మనం కొంతమేర ప్రగతిని సాధించగలిగినా, ఇంకా చేయవలసింది చాలా ఉన్నది. ఇప్పటికీ దేశంలో సరుకుల ఎగుమతికి అవుతున్న రవాణా వ్యయం (లాజిస్టిక్స్) సుమారుగా 13 శాతంగా (అంటే వంద రూపాయల సరుకు ఖరీదులో సుమారు 13 రూపాయలుగా) ఉన్నది. కాగా, ఈ లాజిస్టిక్స్ వ్యయం నగటు అంతర్జాతీయంగా 7–8 శాతంగా ఉంది. ఫలితంగా మన దేశ ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌లలో చౌకధరల పోటీని తట్టుకోవడం కష్టమవుతున్నది. ఇక, మానవ వనరుల నిపుణతల విషయంలో మనం చాలా బలహీనంగా ఉన్నాం. ఈ దిశగా స్కిల్ ఇండియా వంటి కార్యక్రమాలు వచ్చినా, అవి ఇప్పటికి కూడా పెద్దగా ఫలితాలను చూపలేక పోతున్నాయి. ప్రస్తుతం కొత్తగా ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో నిపుణుల శిక్షణకు కృషిచేసే ప్రయత్నాలు మొదలవుతున్నాయి. కనీసం ఈ శిక్షణలు అయినా తానెక్కే రైలు జీవితకాలం లేటు అన్నట్టుగా ఉండవని ఆశిద్దాం! మూడోది యువజనులు అధికంగా ఉండటం. ఇది మన దేశానికి వరంగా ఉండాలంటే వారికి మనం తగిన ఉపాధిని కల్పించగలగాలి. దానికిగాను వారందరికీ తగిన నిపుణతలూ, విద్యను అందించగల పరిస్థితి ఉండాలి. కానీ దురదృష్టవశాత్తు నేడు అది లోపించింది.అంతిమంగా నేడు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పతనమవుతున్న కాలంలో దేశంలో పారిశ్రామిక ప్రగతి కోసం ప్రయత్నించడం కష్టసాధ్యమైన పని. ప్రస్తుతం మన దేశంతో పాటుగా చైనా ఎగుమతులు కూడా భారీగా పడిపోతున్నాయి. ధనిక దేశాల్లో సంక్షోభ వాతావరణం, ఆర్థిక స్థితిగతుల దిగజారుడు, ప్రజల కొనుగోలు శక్తి పతనం వంటివన్నీ దీనికి కారణం. దేశీయంగా కూడా ప్రజల కొనుగోలు శక్తి దిగజారుడు గురించి ముందుగానే ప్రస్తావించుకున్నాం.ఈ నేపథ్యంలో, దేశంలో ప్రజల కొనుగోలు శక్తిని పెంచేందుకు పరస్పర ఆధారిత మూడు ప్రధాన మార్గాలున్నాయి. వాటిలో ఒకటి వ్యవసాయ రంగంలోని వారి ఆదాయాలను పెంచగలగడం. అంటే, కనీస మద్దతు ధర వంటి వాటి దిశగా పెద్ద ముందడుగులు వేయగలగాలి. అలాగే జాతీయ ఉపాధి హామీ పథకం అమలులో చిత్తశుద్ధి అవసరం. అంతకుమించి, నగర ప్రాంతాలకూ జాతీయ ఉపాధి హామీ పథకం తరహా కార్యక్రమాలు అవసరం. ఇక రెండవది సంపద పన్ను. ప్రస్తుతం దేశంలో ఆర్థిక అసమానతలు గతంలో ఎన్నడూ లేని స్థాయిలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దేశీయంగా బిలియనీర్లపై సంపద పన్ను విధించడం అవసరం. దాని ద్వారా సమకూరే వనరులను నూటికి 99 శాతం జనం బాగుకోసం ఖర్చుపెట్టవచ్చు. దానివల్ల దేశానికి అదొక ఆర్థిక ఉద్దీపనగా ఉంటుంది. ఫలితంగా, మనం నేటి మాంద్య స్థితిని అధిగమించే అవకాశం వస్తుంది.ఇక మూడవది కార్మికులు, ఉద్యోగుల వేతనాలను ద్రవ్యోల్బణంతో ముడిపెట్టి, తదనుగుణంగా నిజ వేతనాలు రక్షణ పొందేలా చర్యలు తీసుకోవడం కూడా ప్రస్తుతం తక్షణ అవసరం. ఇది మాత్రమే పడిపోతున్న గ్రామీణ పేదల ఆదాయాన్ని, నగర ప్రాంత ప్రజల కొనుగోలు శక్తిని కాపాడగలదు. ఇలాంటి చర్యలు మాత్రమే దేశీయంగానే డిమాండ్‌ను కల్పించి మేకిన్ ఇండియా, దాని కొనసాగింపు అయిన పీఎల్ఐ పథకాలకు విజయాన్ని సాధించిపెట్టగలదు. వియెత్నాం వంటి దేశాలకు భిన్నంగా భారతదేశం జనాభా రీత్యా చాలా పెద్దది కావడమనే అంశాన్ని మనం సద్వినియోగం చేసుకోవాలంటే దానికిగాను రాశి దృష్ట్యానే కాకుండా ప్రజల నిపుణతలు, విద్య, కొనుగోలు శక్తి వంటి వాసి సంబంధిత అంశాల్లో కూడా మనం ముందడుగు వేయగలగాలి.

## పాకాలలో నాలుగు దశాబ్దాల కల సాకారం





తిరుపతి జిల్లా, పాకాల మండలం, ప్రజాపాలన న్యూస్: చరిత్ర కలిగిన పాకాలలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవతో నాలుగు దశాబ్దాల కల సాకారమైంది. రూ.35 లక్షల నిధులతో ప్రజా రవాణా వ్యవస్థ అయిన ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయింది. సోమవారం సీసీ రోడ్డు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విచ్చేశారు. ఈ క్రమంలో పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. పాకాల ప్రజల కరతాళ ధ్వనుల మధ్య సీసీ రోడ్డును చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించారు. ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసినా మోహిత్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు మరో రూ.35 లక్షల నిధులతో ఆర్చి, ప్రహరీ నిర్మాణం, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అభివృద్ధి చేపట్టిన ఆర్టీసీ బస్టాండ్ ను పాకాల ప్రజలకు అంకితం చేస్తామన్నారు. మండలంలో వివిధ అభివృద్ధి పనులకు రూ.60 కోట్ల నిధులు వెచ్చించినట్లు వెల్లడించారు. మండల అభివృద్ధికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నంగా పద్మజ బాబు రెడ్డి, సర్పంచ్ కస్తూరి, ఏఎంసి ఛైర్మెన్ మున్నీర్, ఈశ్వర్ రెడ్డి, ఆర్.టి.సి కంట్రోలర్ రవిచంద్ర, ఇతర సర్పంచ్ లు, ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ సవాళ్లకు వైసీపీ నేత లు సిద్ధమా..?

పల్నాడు జిల్లా. నరసరావుపేట .జూలై 31 (ప్రజా పాలన ప్రతినిధి) వినుకొండ నియోజకవర్గంలో నారా లోకేశ్ యువగళం పాదయాత్ర



ఆగస్టు 1న జరగనున్న సందర్భంగా... నూజెండ్ల మండలం ముప్పరాజువారిపాలెం వద్ద ఘన స్వాగతం పలికేందుకు టీడీపీ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేస్తున్నాయి. ప్రభంజనంలా యువగళం పాదయాత్ర... నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో అవినీతి సామ్రాజ్యాలుగా ఏర్పడిన పల్నాడు జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో లోకేశ్ బాబు యువగళం పాదయాత్ర జరగబోతుంది. ఆయా నియోజకవర్గాల్లో జరిగిన అవినీతి, అక్రమాలపై లోకేశ్ చాలెంజ్ చేయబోతున్నారు.. పల్నాడు జిల్లాలో జీవి ఆంజనేయులు నాయకత్వంలో జరిగే యువగళం ఒక చరిత్ర సృష్టించబోతుందన్నారు. ఇప్పటివరకు డిపార్ట్మెంట్ల వారీగా జరిగిన అవినీతి, అక్రమాలు, దోపిడీలపై లోకేశ్ బాబు ప్రశ్నిస్తూ, చాలెంజ్ విసరనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు – కోటా నాగ సుధీర్, నరసరావుపేట నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు – తిరుమల కొండ నరసింహరావు, నరసరావుపేట నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు అడుసుమల్లి అప్పారావు, పల్నాడు జిల్లా విభిన్న ప్రతిభావంతుల ఆర్గనైజర్ సెక్రెటరీ – వి సాంబశివరావు, బూతు ఇంచార్జి కనుమూరి నరసింహారావు, గడగట్టు రామారావు, కావూరి వెంకటేశ్వర్లు చిరుమామిళ్ల హనుమంతరావు నర్సరావుపేట బీసీ సెల్ మాజీ అధ్యక్షులు కుంచాల బాజీ దమ్మాటి మల్లికార్జున గార్లపాటి వెంకటేశ్వర్లు మరియు తదితరులు పాల్గొన్నారు

## వై.ఎస్. ఆర్ సమాధిని సందర్శించి నివాళులు అర్పించిన కొమ్మినేని



కడప, ప్రజా పాలన ప్రతినిధి : డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి పేద ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచి వుంటారని సి.ఆర్. మీడియా అకాడమి ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు అన్నారు. కడప జిల్లా "ఇడుపలపాయ" లోని వై.ఎస్. రాజశేఖర రెడ్డి సమాధిని సోమవారం సందర్శించి నివాళులు అర్పించారు. పేదలకు అవసరమైన విద్య, వైద్య సేవలను ప్రజలకు చేరువ చేసిన ఘనత డా.వై. ఎస్. దని ఆయన అన్నారు. తండ్రికి తగ్గ తనయునిగా జగన్ పేదల కోసం పని చేస్తున్నారని ప్రశంసించారు ఈ కార్యక్రమంలో ఛైర్మన్ ఓ.ఎస్.డి.ఎస్. శ్రీనివాస జీవన్, డి.పి.ఓ. లోవరాజు, వై.ఎస్.ఇంటలెక్ట్యువల్ ఫోరం ఛైర్మన్ శాంత మూర్తి, డా. రవికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత సమయానికి అర్జీలకు పరిష్కారం చూపాలి: జిల్లా కలెక్టర్



మచిలీపట్నం కలెక్టరేట్ జూలై 31 ప్రజాపాలన :ఎలాంటి జాప్యం చేయకుండా నిర్ణీత సమయానికే అర్జీలకు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు.సోమవారం ఆయన స్పందన సమావేశపు మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎమ్.వెంకటేశ్వర్లు, కే ఆర్ ఆర్ సీ డిప్యూటీ కలెక్టర్ శివనారాయణ రెడ్డి, బందరు ఆర్డీవో ఐ.కిషోర్ లతో కలసి స్పందన కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ సమస్యలకు పరిష్కారం కోరుతూ ప్రజలు జిల్లా నలుమూలల నుంచి వస్తున్నారని, ఆయా శాఖల అధికారుల దృష్టికి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని చెప్పారు. ఈ క్రమంలో అర్జీల సమస్యలపై ఆయన జిల్లాలోని ఆయా మండలాల తాహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. తక్షణమే వాటిని పరిష్కరించాలని తహశీల్దార్లను ఆదేశించారు.

స్వీకరించిన అర్జీలలో కొన్నింటి వివరాలు:

ఆర్ఎస్ నంబర్ 111/4 లో 42 సెంట్ల భూమి ఆక్రమణకు గురైందని, దీనిపై కోర్టు నుంచి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చినప్పటికీ ఆక్రమణదారులు సంబంధిత భూమిని ఆక్రమించుకున్నారని, మ్యుటేషన్ చేసి పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించవలసిందిగా కృత్తివెన్ను మండలం, మాట్లం గ్రామానికి చెందిన నడకుదుటి మారెమ్మ అర్జీ సమర్పించారు.

గుడ్లవల్లేరు మండలంలోని లంకదొడ్డి గ్రామానికి చెందిన ఆర్ఎస్ నెంబర్ 177 లో గల 17 ఎకరాల వక్ఫ్ భూమిని ఆక్రమణ దారుల నుండి కాపాడాలని కృష్ణాజిల్లా ముస్లిం ఐక్య కమిటీ సభ్యులు అర్జీ ద్వారా విన్నవించారు.

చినపాండ్రాక గ్రామం తాలూకా పొలాల్లోని మురుగునీరు బయటకు పోవుటకు ఇంతేరు రోడ్డు నుండి రంగారావుపేట వరకు ఉన్న 10 అడుగుల వెడల్పు గల మురుగుబోదిని కొంతమంది పూడ్చివేసారని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆ గ్రామానికి చెందిన రైతులు తమ అర్జీ ద్వారా కలెక్టర్ ని కోరారు.

సైనిక్ వెల్ఫేర్ నిధిని అందించిన జిల్లా డ్వామా సిబ్బంది:

జిల్లాలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది రూ.2.25 లక్షల నగదును సేకరించి సైనిక్ వెల్ఫేర్ నిధికి అందించారు. సోమవారం స్పందన సమావేశపు మందిరంలో డ్వామా పీడీ జీవీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చేతుల మీదుగా ఈ నిధిని అందజేశారు. సైనికుల సంక్షేమం కోసం చేసిన మంచి పని ఎంతోమందికి ఆదర్శం అని కలెక్టర్ ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ స్పందన కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## "ఎస్సీ ఎస్టీలపై కొనసాగుతున్న మారణకాండను వెంటనే అరికట్టి దోషులకు కఠిన శిక్షలు విధించాలి"

### ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాగిశెట్టి ధర్మయ్య



ప్రజాపాలన ప్రతినిధి: భిన్నత్వంలో ఏకత్వం కలిగిన గొప్ప దేశంగా ప్రపంచం గౌరవించే భారతదేశంలో, అమానవీయ సంఘటనలు బడుగు బలహీన వర్గాల మీద జరుగుతూ, ప్రపంచ సమాజంలో తలవంచుకునే పరిస్థితిని యావత్ భారత జాతికి కలిగిస్తూ ఉంటే, ప్రభుత్వాలు పక్షపాత వైఖరితో వ్యవహరించడం మరియు కఠిన చర్యలు తీసుకోకపోవడం పట్ల తీవ్ర నిరసనను తెలియజేస్తూ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాము.మణిపూర్ మారణకాండలో 145 మంది వరకు మృత్యువాత పడి వేలాదిమంది దాడులకు గురై ఆస్పత్రుల పాలైతే ఆ పరిస్థితులను అక్కడి రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం సమర్థవంతంగా అణచివేయకపోవడంతో, ఆ ప్రభావం దేశంలోని అన్నిచోట్ల పడుతోంది. ఒంగోలు జిల్లాలో ఒక గిరిజన యువకుడి నోటిలో అగ్రకులస్తులు మూత్రం పోస్తూ కాళ్లతో తంతూ పైశాచిక ఆనందాన్ని అనుభవిస్తూ ఆ దృశ్యాన్ని వీడియోలో చిత్రీకరించి ప్రసారమాధ్యమాల్లో వచ్చేటట్లు నిర్భీతిగా చేస్తే, పక్కనే ఉన్న బాపట్ల జిల్లా అద్దంకి మండలంలో ఎస్టీల మీద అగ్రకులస్తులు దాడులు చేసి వారిని భయభ్రాంతులకు లోను చేయడం జరిగింది. ఈ పరిణామాలను సకాలంలో అణచివేసి దోషులను కఠినంగా శిక్షించకపోతే ఇలాంటి దాడులు మరిన్ని పెరిగి ప్రజల్లో తీవ్రమైన అలజడి అభద్రతాభావం పెరిగి రాజ్యాంగ సంక్షోభం ఏర్పడే ప్రభావం ఉంది. పోలీసు వారు సత్యమేవ జయతే అనే నినాదంతో ముందుకు పోవాలి అనేది నిర్దేశించబడిన సత్యం. అగ్రకులాలకు రాజకీయాల అండదండలు ఉన్నప్పటికీ, నిరుపేదలకు రాజ్యాంగ ప్రతిబింబాలైన పోలీసు వారు వారి యొక్క అన్నదండలను రక్షణను కల్పించాలి అనేది పోలీసు వారి బాధ్యత. దోషులను ఎలాంటి ఆలస్యానికి తావివ్వకుండా వెంటనే కఠినంగా శిక్షించేలాగున తక్షణ చర్యలు గైకొనాలని తద్వారా ప్రజల్లో ఆత్మస్థైర్యాన్ని అభివృద్ధి చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము. అగ్రకులాల వారందరూ అక్రమార్కులు కారు. కానీ, అగ్రకులాల్లో అక్రమంగా ప్రవర్తించే వాళ్లను అగ్రకులాల వాళ్ళు క్యాస్ట్ ఫీలింగ్ తో సమర్ధించకూడదు. దయచేసి భారత సమాజ సౌభాగ్యం కోసం భారతీయ పౌరులైన ప్రతి కులస్తుడు ప్రతి మతస్థుడు ఇలాంటి దుశ్చర్యలను ఎండగట్టి సమాజ వికాసానికి పాటుపడాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు కలెక్టర్, ఎస్పీ బాధితులను పర్సనల్గా పరామర్శించాల్సిన బాధ్యత వారి మీద ఉన్నది అని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాము

## విశ్వనాథ పల్లి గ్రామంలో "గడపగడపకు -మన ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు



అవనిగడ్డ జూలై 31 ప్రజాపాలన :వైయస్ జగన్ పై రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక కుట్రలు పన్నుతున్న ప్రతిపక్షాలు : అవనిగడ్డ నియోజకవర్గం శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు. వైయస్ జగన్ అమలు చేస్తున్న పథకాలపై సంతృప్తి వ్యక్తం చేస్తున్న ప్రజలు : ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు కోడూరుమండలంలోని "విశ్వనాథ పల్లి" గ్రామంలో "గడపగడపకు -మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రంప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్ లను శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ప్రజలకు అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు సంతృప్తికర స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని.. తద్వారా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పై ప్రజల్లో రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని తెలిపారు. అర్హులైన పేదలకు ప్రభుత్వం ద్వారా ఎంత మంచి చేయగలిగితే అంత మంచిని చేసేందుకే జగనన్న అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. వారి జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా పరిపాలన చేస్తూ సంక్షేమాంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా మహిళ సాధికారతకు పెద్దపీట వేస్తూ వారిని ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకువచ్చేలా ఆర్థిక చేయూత అందిస్తూ మహిళాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రతి మహిళను తోబుట్టువుగా భావిస్తున్న జగన్ వారికి నామినేటెడ్ పదవులలోనూ, ప్రభుత్వ పదవులలోనూ అవకాశాలు కల్పిస్తూ ప్రోత్సహిస్తున్నారని కొనియాడారు. ప్రజల కోసమే పాటుపడుతున్న జగనన్న కు ఎల్లప్పుడూ ప్రజా మద్దతు ఉంటుందని రాబోవు ఎన్నికల్లో గతంలో కంటే ఎక్కువ సీట్లు సాధించి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టనున్నట్లు ధీమా వ్యక్తం చేశారు ..ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ యార్డ్ చైర్మన్ కోక్కిలగడ్డ వెంకటేశ్వరరావు, జెడ్పిటిసి సభ్యులు యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, జిల్లా రైతు విభాగం నాయకుల కొండవీటి వెంకటనారాయణ, ఎంపీటీసీ సభ్యులు గంగాధర్ రావు,, పిఏసిఎస్ అధ్యక్షురాలు తోట వెంకటేశ్వరమ్మ, సూరిబాబు,,స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, వాలంటీర్లు –సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు .

## రావి అధ్వర్యంలో కాల్వువ పూడిక తీత పనులు పరిశీలించిన టిడిపి పట్టణ, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలల అధ్యక్షులు



గుడివాడ : గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు అదేశాల మేరకు గుడ్లవల్లేరులో రైతులకు ఉపయోగపడే కాల్వ పూడిక తీతీ పనులను సోమవారం టిడిపి పట్టణ, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్యాసిరావు, కొసరాజు బాపయ్యచౌదరిలు గుడ్లవలేరు మండలంలోని వేమవరం గ్రామంలో జరుగుతున్న పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే నాయకుడు రావి వెంకటేశ్వరరావు అన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో అయన గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు మండల నాయకులు అడుసుమిల్లి రామ్మోహన్రావు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## చంద్రగిరిలో పెట్రోల్ క్యాన్ తో ఆమరణ నిరాహారదీక్షకు దిగిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని






తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, ప్రజాపాలన న్యూస్: చంద్రగిరిలో పెట్రోల్ క్యాన్ తో ఆమరణ నిరాహారదీక్షకు దిగిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే గారు ఇసుక మాఫియాతో నియోజకవర్గంలోని మండలాల్లో ఉన్నటువంటి కాలువలను పూర్తిగా ఇసుక లేకుండా చేస్తున్నారని దీనివలన గుంతలు ఏర్పడి ప్రజల ప్రాణాలకు ముక్కు ఏర్పడుతుందని దీనికి సాక్ష్యం ఇసుక మాఫియా తీసిన గోతిలో పడి విద్యార్థి కార్తీక్ మృతి చెందారని అదేవిధంగా ఇసుక టిప్పర్ల కిందపడి అనేకమంది గాయాలపాలై చనిపోయిన సంఘటనలు ఉన్నాయని ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని ఆరోపించారు. అదేవిధంగాన్యాయం కోసం ప్రాణం పోయేంత వరకు పోరాడుతానని, అడ్డుకోవాలని చూస్తే పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటానని, నియోజకవర్గ ఇన్చార్జ్ గా ప్రజల భద్రత నాపై ఉందని, నెల రోజులుగా పోరాటం చేస్తుంటే శవ రాజకీయాలంటారా, కార్తీక్ తల్లితండ్రులను మభ్యపెట్టి శవ రాజకీయాలు అని చెప్పిస్తారా, ఇసుక తోడేస్తే రైతులు నష్టపోతారని, ప్రమాదాలు జరుగుతాయని, నెల రోజులుగా నెత్తీనోరూ మొత్తుకుంటున్నా స్పందించపోగా 24 మంది పై కేసులు పెట్టిన విషయం మరచిపోయారా, ప్రజల కోసం, రైతులు కోసం పోరాటాలు చేస్తే శవ రాజకీయాలంటారా, రామాపురంలో డంపింగ్ యార్డ్ తరలింపు కోసం ఎమ్మెల్యే చేసింది చెత్త రాజకీయం కాదా అని రాయలచెరువు కట్ట సమయంలో చాపర్ (హెలికాప్టర్) రాజకీయాలు చేసింది ఎవరని, ఇసుక మాఫియా పై కేసులు, సహకరించిన అధికారులను సస్పెండ్ చేసే వరకు పోరాటం కొనసాగిస్తాని డిమాండ్ చేశారు.

## మాజీ సర్పంచ్ ని పరామర్శించిన జొన్నలగడ్డ విజయ్ కుమార్



పల్నాడు జిల్లా. సత్తెనపల్లి. జూలై 31 (ప్రజా పాలన ప్రతినిధి.): అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ సర్పంచ్ బెల్లంకొండ లూర్దు రాజు ను లిబై భీమ్ భారత్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్లి పరామర్శించారు. సోమవారం ముప్పాళ్ల మండలం గండికోట తురకపాలెం గ్రామంలో ఆయన నివాసానికి వెళ్లి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఏ ఆసుపత్రిలో..చికిత్స పొందుతున్నారు, ప్రస్తుతం ఎలా ఉంది తదితర వివరాలను ఆయన్ని ఆయన కుమారుడు బెల్లంకొండ శ్యామ్ ను ఆడిగి తెలుసుకున్నారు. అన్ని వేళలా అందుబాటులో ఉంటానని ఏమైనా అవసరమైతే తనకు ఫోన్ చేయండి వారికి సూచించారు. రెండు పర్యాయాలు సర్పంచిగా, ధూళిపాళ్ల సొసైటీ డైరెక్టర్ గా నిర్వహించిన లూర్దురాజు తనకు ఆదర్శమని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాతంగి సుధాకర్ రావు, నాయకులు జడ కమల్ కుమార్, శ్రీరామ మూర్తి, గొర్రె ముచ్చు వెంకటేశ్వర్లు, పద్మారావు, వెంకట్, రాజా, శ్రీనివాసరావు, రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల కొరకు ఎంతవరకైనా పోరాడుతా: మాజీ ఎమ్మెల్యే బండారు






నరసాపురం, జూలై 31 (ప్రజాపాలన ప్రతినిధి) : స్థానిక స్టీమర్ రోడ్డులో డ్రైనేజి నిర్మాణం పేరుతో శనివారం రాత్రి అక్రమంగా దుకాణాల అరుగులను తొలగించిన నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్, అధికారులు, పోలీసులు మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు పట్ల దౌర్జన్యంగా వ్యవహరించిన తీరుకు నిరసనగా సోమవారం నరసాపురం పట్టణంలో అన్ని వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి సంఘీంభావం తెలిపారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు తెదేపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు నియోజకవర్గ ప్రజలు, వ్యాపారుల పట్ల వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ పట్టణంలో రాయపేట కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటరు వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ హత్యలు, అరాచకాలు, దోపిడీలతో రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే ప్రసాదరాజు తన తప్పులను వేలెత్తి చూపేవారిపై కక్ష కట్టి పోలీసులతో తప్పుడు కేసులతో అక్రమంగా అరెస్టు చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే ప్రసాదరాజు, మున్సిపల్ అధికారులు వ్యాపారుల పట్ల కక్ష సాధింపుగా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వ అధికారులు రాజకీయ ఒత్తిడులకు లొంగకుండా ప్రజలకోసం పనిచేస్తే వారి వృత్తికి గుర్తింపు ఉంటుందని అన్నారు. అన్యాయం జరిగితే ఎదిరించినప్పుడే వ్యవస్థలో మార్పు వస్తుందని దానికి ఉదాహరణ పట్టణంలో వ్యాపారులు స్వచ్ఛందంగా షాపులు మూసివేసి బందు పాటించడమని అన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు, వ్యాపారులకు సమస్యలు ఉంటే వాటి పరిష్కారంకోసం ఎంతవరకైనా పోరాడతానని అన్యాయం జరిగినవారికి అండగా ఉంటానని మాధవనాయుడు స్పష్టం చేశారు. అక్రమంగా షాపులు తొలగించడం, తనపై పోలీసులు వ్యవహరించిన తీరుపై స్వచ్ఛందంగా బందు పాటించి సంఘీంభావం తెలిపిన వ్యాపారులకు, ప్రజలకు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి మాధవ నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిటికెల రామ్మోహనరావు, అంగ్రాజు రామన్న, రేవు ప్రభుదాస్, కడలి మోహనరావు, చాగంటి బ్రదర్స్, గన్నవరపు శ్రీనివాస్, చెంపాటి సత్యనారాయణ రాజు, సత్తినేని త్రిమూర్తులు, మాంగ్రు హేమలత, చల్లా పద్మావతి, గాడి శివగౌరి, నడిపూడి కృష్ణ, కొండేటి శ్రీను, బస్వాని ఏడుకొండలు, తిరుమాని తాతయ్య, పులపర్తి దత్తు యూత్, పులపర్తి సతీష్, శ్రీధర్, పోలిశెట్టి సాంబ, బందెల రవీంద్ర, నడిపూడి శ్రీను, వెలిది ముక్తేశ్వరరావు, కొల్లాటి హరి, కవురు రంగ, అడిదెల డానియేలు, మొసుగంటి శేఖర్, గుబ్బల మహేష్, ఆరవ రాంబాబు, గంధం తేజ తదితరులు పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం..



గోకవరం జులై 31 ప్రజా పాలన: మండలం తంటికొండ గ్రామంలో జగనన్న జలసిరి పథకం ద్వారా త్రాగునీటి సమస్యలనుపరిష్కరించేందుకు. దళితవాడలో బోరు బావి నీ తవ్వారు. విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రాజశేఖర్. నీటి ప్రభావం లేక ఆ భావి నీ వదిలేశారు. ఆ బావి ద్వారా ప్రమాదాలు పొంచి ఉన్నాయని మాల మహానాడు అధ్యక్షుడు కంచుమూర్తి రాజశేఖర్ అన్నారు. పంచాయతీ అధికారుల కు ఫిర్యాదు చేసిన నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని రాజశేఖర్ తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని రాజశేఖర్ అన్నారు.

## రైతున్నలకు అందుబాటులో ఎరువులు. సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు...



గోకవరం జూలై 31.ప్రజా పాలనగోకవరం సొసైటీలో రైతులకు అందుబాటులో ఎరువులు ఉన్నాయని సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు తెలిపారు. గోకవరం సొసైటీలో అందుబాటు లో యూరియా, డిఎపి, పోటాష్,జింక్,20?20?0?13 రకాల ఎరువులు, తంటికొండ, రంప యర్రంపాలెం లలో అందుబాటులో ఉన్నాయని రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు తెలిపారు.

## జనసేన ఆర్కె అధ్వర్యంలో వృద్ధులకు ఉచితంగా వైద్యపరిక్షలు



గుడివాడ : నిత్యం సేవకు అంకితమైన ఆర్కె పేదలకు, వృద్ధులకు అవసరమైన సేవలు చేస్తు శభాస్ అర్కె అనే విధంగా పేరు తెచుకోవడం కోంత మందికే సాధ్యమౌతుందని ఆర్ఎంపి వైద్యులు డా॥ కోలా వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక బేతవోలు లోని శాంతి వృద్దుల ఆశ్రమంలో వృద్ధులకు మాచర్ల రామకృష్ణ(అర్.కె) ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గుడివాడ ఆర్ఎంపి వైద్యులు కోలా మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో పవన్‌కళ్యాణ్ స్పూర్తితో ఆశ్రమంలో ఉన్న వృద్దులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వారికి ఉచితంగా మందులు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్బంగా పలువురు వృద్ధులు మాట్లాడుతూ చివరి దశలో ఏ తోడు లేక ఒంటరిగా ఉంటున్న మాకు అత్మబంధువుగా ఆర్.కె ఎప్పుడు తోడుగా ఉంటు సేవా చేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ మీరాషరీఫ్ ,నూనె అయ్యప్ప, దివిలి సురేష్, గంట అంజి, చరణ్ తేజ్, పందిళ్ళ శీను, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటల ఎన్యుమరేషన్ వెంటనే మొదలు పెట్టాలి: జిల్లా కలెక్టర్



మచిలీపట్నం కలెక్టరేట్ జూలై 31 ప్రజాపాలన :జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటల ఎన్యుమరేషన్ వెంటనే మొదలు పెట్టాలని జిల్లా కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎం .వెంకటేశ్వర్లు జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పంట నష్టం ఎన్యుమరేషన్, ఓటిఎస్, కళ్యాణమస్తు స్వాతంత్ర దినోత్సవ ప్రసంగం.– మంత్రి గారి సందేశం, జగనన్న సురక్ష, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు పంటలు దెబ్బతిని రైతులు చాలా నష్టపోయారని వారికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దెబ్బతిన్న పంటల నష్టం ఎన్యూమరేషన్ వెంటనే చేపట్టి ప్రభుత్వానికి నివేదికలు పంపించాలన్నారు.పంటకాలువలు, మురుగు కాలువల్లో పూడిక, గుర్రపు డెక్క, తుంటికాడలు తొలగింపు పనులు ఏ మేరకు జరుగుతున్నాయో ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ ఆగస్టు 15వ తేదీ లోగా ఆ పనులన్నీ పూర్తి కావాలని సూచించారు.వన్ టైం సెటిల్మెంట్ పత్రాల రిజిస్ట్రేషన్ పనులు పెండింగ్లో ఉన్నాయని వాటన్నిటిని వెంటనే పూర్తి చేయాలన్నారుకళ్యాణమస్తు, షాది తోఫా పథకాల కింద 730 దరఖాస్తులు వచ్చాయని అవి ఎంపీడీవో లాగిన్ లో పెండింగ్లో ఉన్నాయని వాటిని సత్వరమే పరిశీలించి మంజూరుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. ఆగస్టు 8వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించనున్నారని చెప్పారు.ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు ప్రసంగించే సందేశం తయారు చేయుటకు జిల్లా అధికారులందరూ వారి వారి ప్రగతి నివేదికలను వెంటనే జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారికి పంపించాలని ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్లో మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## కక్షి దారులకు సత్వర న్యాయం: జిల్లా కలెక్టర్ రాజబాబు



మచిలీపట్నం కలెక్టరేట్ జూలై 31 ప్రజాపాలన :సోమవారం స్పందన కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ వారికి సత్వరమే న్యాయం జరిగేలా క్రింది స్థాయి సిబ్బందిని ఆదేశించారు. కృత్తివెన్ను మండలం నుండి తిరుమాని ముత్యాలమ్మ అను స్త్రీ తన మామగారి నుండి సంక్రమించిన ఆర్ఎస్ నెంబర్ 63 గ్రామకంతం డోర్ నెంబర్ 651 లో ఉన్న 64 చదరపు అడుగుల విస్తీర్ణం గల నివాస స్థలమును 2000 సంవత్సరంలో అప్పటి బంటుమిల్లి రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ జరిగినదని, కొద్ది రోజుల క్రితం గ్రామ సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ ముందస్తు నోటీసులు లేకుండా ఇంటి గోడను కూల్చి వేసినారని డాక్యుమెంట్స్ ప్రకారం తన స్థలము కొలిపించి న్యాయం చేయాలని కోరగా స్పందించిన కలెక్టర్ జిల్లా సర్వేయర్ కు ఆ బాధ్యతను అప్పచెప్పారు. అలాగే పెదకల్లేపల్లి గ్రామ కాపురస్తులు ప్రబల సూర్యనారాయణ తమ కుటుంబము నకు చెందిన ఆస్తిని అచ్చుటి రెవిన్యూ సిబ్బంది వేరే వారికి పట్టాదారు పాస్ పుస్త కాలు ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నారని తెలుపగా వారి రిజిస్ట్రేషన్లు ఆపమని మొవ్వ రిజిస్టర్ వారికి, పాస్ పుస్తకాలు ఆపమని మోపిదేవి ఎమ్మార్వో గారికి ఉత్తర్వులు జారీ చేశారు. మచిలీపట్నం హైని స్కూలుకు సంబంధించి హైదరాబాదులో ఉన్న భూమిని కొంతమంది వ్యక్తులు ప్లాట్లుగా విభజించి విక్రయించినారని, ఇప్పుడు విజయవాడలో ఉన్న భూములు కూడా అమ్మే ప్రయత్నం చేస్తున్నారని, అంతేకాకుండా ఎంతోమంది మేధావులను తయారుచేసిన విద్యాలయాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఫిర్యాదు చేయగా దానిపై తక్షణమే విచారణ చేపట్టాలని జిల్లా రెవిన్యూ అధికారికి సూచించారు.

## గోదాములను పరిశీలించిన జాయింట్ కలెక్టర్



నరసాపురం, జులై 31 (ప్రజాపాలన ప్రతినిధి) :జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందరరెడ్డి సోమవారం భారత ఆహారసంస్థ గోదాములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ గోదాములో ఏర్పాటు చేసిన నరసాపురం మండల స్థాయి గోదాము వద్ద వర్షపునీరు నిల్వ ఉండటాన్ని పరిశీలించి గోదాము కేంద్రంను మార్చేందుకు మరొక అనువైన ప్రాంతాలను చూడాలని అధికారులకు సూచించారు. వరద ముంపుకు గురైన కొత్త నవరసపురం, పాత నవరసపురం గ్రామాలలో నిత్యవసర వస్తువుల పంపిణీ వేగంగా పూర్తి చేయాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్, డిప్యూటీ తహసిల్దార్ నాగదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యని సత్కరించిన తెలుగుదేశం పార్టీ న్యాయవాదుల బృందం



నందిగామ జులై 31 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం కాకాని నగర్ నందు మాజీ శాసనసభ్యురాలు తంగి రాల సౌమ్య కార్యాలయంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు మా న్య శ్రీ నారా చంద్రబాబునాయుడు నందిగామ నియో జకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా తంగిరాలసౌమ్య పేరు ప్రకటించిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ న్యా యవాదుల బృందం ఆమెని వారి కార్యాలయంలో శా లువాతో సత్కరించి సన్మానించారు.

## అంగన్ వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు

వీరులపాడు జూలై 31 ప్రజా పాలన ప్రతినిధి మండ ల కేంద్రంలోని అంగన్ వాడి ప్రీ ప్రైమరీ స్కూలు ను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రా వు సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందిస్తున్నారా అనే విషయా లను సిబ్బందిని ఆరా తీశారు ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల ద్వారా చిన్నా రులు, గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన, మెరుగైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రా ల ను ప్రీ ప్రైమరీ స్కూల్స్ గా మార్చి, బాల్య దశ నుంచి విద్యార్థులకు పౌష్టికాహారం, మెరుగైన విద్య అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మో హన్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో స్థా నిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నా యకులు, అంగన్వాడి సిబ్బంది, తదితరులు పాల్గొ న్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు అందజే స్తున్న ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జులై 31 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లో 6వ వార్డ్,కాకాని నగర్ కు చెందిన ఉమ్మనేని గోపి కుమారుడు ఉమ్మనేని నందన్ (7సం) నరాల బలహీ నత (జిబీఎస్ వ్యాధి) తో బాధపడుతున్నారనే విష యాన్ని స్థానిక నాయకుల ద్వారా ప్రభుత్వవిప్ శాసన సభ్యులు సామినేని ఉదయభాను దృష్టికి తీసుకు రా వడంతో తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి జగన్మోహ న్ రెడ్డితో మాట్లాడి ముఖ్యమంత్రి సహాయ నిధి నుం డి 2లక్షల రూపాయలు ముందస్తు వైద్య ఖర్చుల ని మిత్తంమంజూరు చేయించడం జరిగింది.సోమవారం నాడు ఆ పత్రాన్ని లబ్ధిదారునికి సామినేని ఉ దయ భాను అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వై స్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు ఆ కు ల శ్రీకాంత్ బాజీ,ఎస్టీ విభాగం అధ్యక్షులు బద్దు నా యక్,పెనుగంచిప్రోలు సచివాలయాలు కన్వీనర్ కన్న మాల శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మచిలీపట్నం కలెక్టరేట్ ధర్నా చౌక్ లో ధర్నా



మచిలీపట్నం టౌన్ జూలై 31 ప్రజాపాలన :మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మచిలీపట్నం కలెక్టరేట్ ధర్నా చౌక్ లోసోమవారం ధర్నా చేపట్టారు.జిల్లాలోని అన్ని మండలాల నుండి ధర్నా లో పాల్గొన్న మధ్యాహ్న భోజనం కార్మికులు మధ్యాహ్న భోజనం కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి ప్రతి నెల 5వ తేదీలోపే వేతనాలు బిల్లులు ఇవ్వాలిప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి వంట చేసేటప్పుడు అగ్ని ప్రమాదానికి గురై ఉన్నవారికి నష్టపరిహారం చెల్లించాలి బకాయి ఉన్న 12 నెలల జీతాలు వెంటనే చెల్లించాలి గుర్తింపు కార్డులు ఇవ్వాలి అని పెద్ద ఎత్తున నినాదాలు జిల్లా కలెక్టరేట్ స్పందన కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో జిల్లా కలెక్టర్ పి రాజబాబుకు పలు డిమాండ్ తో కూడిన వినతి పత్రానందించిన మధ్యాహ్న భోజనం కార్మికులు.

## గ్రాడ్యుయేషన్, కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట జూలై 31 ప్రజాపాలన ప్రతినిధి మండలపరిధిలో చిల్లకల్లు గ్రామంలో రెవరెండ్ ఫిలిఫ్ ని వాసంలో రెవరెండ్ ఫిలిఫ్, లిల్లీ ఫిలిప్ దంపతుల కు మారుడు జయపాల్ ఫిలిఫ్ ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని మహిళలకు ఆరు నెలల కుట్టుమిషన్ శిక్ష ణ అనంతరం గ్రాడ్యుయేషన్, కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇం చార్జి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తాళ్లూరి వెంకటేశ్వరరావు, రావూరి విశ్వనాథం, కారుపాటి డేవిడ్, మల్లె బోయిన జ్వాలా, పసుమర్తి మహేష్, కారుపాటి వినోద్ (పండు), నాయి ని రజిని, దోగుపర్తి నాగభూషణం, ఆలూరి రమణ త దితరులు పాల్గొన్నారు.

## బిజెపి చేస్తున్న మోసాన్ని వ్యతిరేకించండి: వామ పక్షాలు



విశాఖపట్నం ప్రజా పాలన ప్రతినిధి: విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ ఏర్పాటు, విభజన హామీల అమలు పై బిజెపి చేస్తున్న మోసానికి వ్యతిరేకంగా సీపీఎం, సీపిఐ పార్టీలు నిరసన తెలియజేసాయి. విశాఖ నగరంలోని జీవీఎంసీ ఎదురుగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు గంగారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల భూములను రహేజా వంటి కార్పొరేట్ కంపెనీలకు అతి తక్కువ ధరలకు భూములు కట్టబెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కోసం బిజెపి వారితో కలిసి ముఖ్యమంత్రి జగన్ విశాఖకు రావడానికి వ్యతిరేకించారు. అదేవిధంగా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 900 రోజుల నుండి కార్మికులు ఉద్యమం చేస్తుంటే ముఖ్యమంత్రి జగన్ వారి కోసం ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. మరోవైపు గంగవరం పోర్టు కార్మికులు గత 27 రోజులుగా కార్మిక చట్టాలు పోరాటం చేస్తుంటే కనీసం వారితో రాష్ట్ర ప్రభుత్వం చర్చించడం లేదని మండిపడ్డారు. తక్షణం ఈ సమస్యలపై ముఖ్యమంత్రి జగన్ స్పందించాలని డిమాండ్ చేశారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేయించుకోవాలి

**డోర్ టు డోర్ ఓటర్ల జాబితా సర్వే తనిఖీ చేసిన చీఫ్ ఎలక్షన్ కమీషనర్ ముఖేష్ కుమార్ మీనా**



విశాఖపట్నం, ప్రజా పాలన ప్రతినిధి జూలై 31: అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేయించుకోవాలని చీఫ్ ఎలక్షన్ కమీషనర్ ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. సోమవారం ఉదయం జిల్లాలో అర్బన్ ప్రాంతంలో ఉన్న ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎదురుగా 221 నెంబరు గల పోలింగ్ స్టేషన్ వద్ద ఇంటింటికి ఓటరు సర్వే కార్యక్రమంలో చీఫ్ ఎలక్షన్ కమీషనర్ జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి.ఎల్.ఓ డోరు టు డోరు సర్వే పై స్థానికంగా అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్న ఓటర్లను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదే విదంగా పాత వారి వివరాలు, కొత్తగా చేరిన వారి నమోదు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటు అనేది భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని, 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరూ భాద్యతగా తమ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఆర్డీఓ బాస్కర్ రెడ్డి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు వెంకటేశ్వర్లు, రామ్మెరీహన రావు , బూత్ లెవెల్ అధికారులతో పాటు బూత్ లెవెల్ ఏజెంట్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్, ఎమ్మెల్యేమొండితోక జగన్ మోహన్ రావుకు జీవితాంతం రుణపడి ఉంటా: విద్యార్థి శ్రీహర్ష



నందిగామ జులై 31 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాస నసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ని మున్నలూరు గ్రామానికి చెందిన సూర్యదేవర శ్రీ హర్ష అనే విద్యార్థి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.అమెరికాలోని న్యూ యార్క్ విశ్వవిద్యాలయంలో సీటు పొందిన విద్యార్థి శ్రీహర్ష ను ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా విద్యార్థి శ్రీ హర్ష మాట్లాడుతూవిదేశాల్లో ఉన్నత చ దువులు చదవాలని తనకు ఎంతో ఆసక్తి అని.కానీ వ్యవసాయం మీద ఆధారపడ్డ తల్లిదండ్రులకు తన ను విదేశాల్లో చదివించేంత ఆర్థిక వెసులుబాటు లేక పోవడం వల్ల స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జ గన్ మోహన్ రావు ద్వారా జగనన్న విదేశీ విద్యా దీ వెన పథకానికి దరఖాస్తు చేసుకున్నానని తెలిపారు. తనకు ఫీజు మంజూరయ్యేలా కృషి చేసిన స్థానిక ఎ మ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ఎ ప్పటికి రుణపడి ఉంటామన్నారు ఈ సందర్భంగా మొండితోక జగన్ మోహన్ రావు మాట్లాడుతూతమ పిల్లల చదువులు తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతో సీఎం జగనన్న అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, ఫీజు రియంబర్స్మెంట్, జగనన్న విదేశీ విద్యా దీవెన లాంటి పలు రకాల పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్ర మంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# సంక్షేమంలో దేశానికే పైలట్‌గా జగన్ ప్రభుత్వం

## రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : సంక్షేమ కార్యక్రమాల అమలులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికే మార్గదర్శకంగా.. ఇతర రాష్ట్రాలకు ఓ మోడల్ గా నిలిచిందని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 62 వ డివిజన్ 271వ వార్డు సచివాలయ పరిధిలో సోమవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ అలంపూరు విజయలక్ష్మితో కలిసి ఆయన పాల్గొన్నారు. లక్ష్మీనగర్లో విస్తృతంగా పర్యటించి 160 గడపలను సందర్శించారు. గత ప్రభుత్వంలో మాదిరిగా మొక్కుబడి పర్యటనలు కాకుండా, ప్రతి సమస్యను నమోదు చేసుకొని వాటిని పరిష్కరిస్తున్నామని మల్లాది విష్ణు చెప్పారు. కనుకనే నాలుగేళ్ల కాలంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలలో గట్టి నమ్మకం ఏర్పడిందన్నారు. అవినీతికి తావులేని స్వచ్ఛమైన పారదర్శక పాలన, పేదలకు ఆలంబనగా నిరంతరాయంగా కొనసాగుతున్న సంక్షేమ పథకాలు.. జనాదరణను మరింతగా పెంచాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాల కార్యక్రమాలు, నగదు బదిలీలు గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయలేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై వినతులు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో ప్రజా వినతులకు పరిష్కారం లభించిందని మల్లాది విష్ణు అన్నారు. దాదాపు కోటి మందికి కార్యక్రమం ద్వారా ప్రయోజనం చేకూరగా.. నియోజకవర్గంలో 32,794 ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. పూర్తి ఉచితంగా జగనన్న సురక్ష కార్యక్రమం కొనసాగిందని.. 11 రకాల సేవలను అందించడం ద్వారా మిగిలిపోయిన అర్హులు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. ప్రభుత్వ వ్యవస్థలపై నిన్నమొన్నటి వరకు ప్రజలలో నెలకొన్న వ్యతిరేక భావనను పూర్తిగా తొలగించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని మల్లాది విష్ణు అన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సుపరిపాలనపై అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని మల్లాది విష్ణు అన్నారు. ప్రజలంతా జగనన్న పాలన శభాష్ అంటూ కీర్తిస్తుంటే ప్రతిపక్షాలు ఈర్ష్య, ద్వేషాలతో రగిలిపోతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు సంతోషంగా ఉండడం చూసి ఓర్వలేక ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. ఎల్లో మీడియా సాయంతో ప్రజలలోకి తప్పుడు సంకేతాలు పంపే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, అప్పులపై కనీస అవగాహన కూడా లేకుండా ఎవరికి వారు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా కలిసి చేస్తున్న కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పేదలందరూ బాగుండాలంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని మల్లాది విష్ణు అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోని 175 అసెంబ్లీ స్థానాలలో వైఎస్సార్ సీపీ విజయభేరి ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఈ (యూజీడీ వాటర్ సప్లై) రామకృష్ణ, ఆర్ఐ(సివిల్ సప్లై) శరత్, సీడీఓ జగదీశ్వరి, నాయకులు అలంపూర్ విజయ్, వీరబాబు, రామిరెడ్డి, మస్తాన్, హైమావతి, బోరా బుజ్జి, గ్రేసీ, బ్రహ్మేంద్ర, వెంకట్, పి.శ్రీనివాస్, సాంబయ్య, సుభాన్, రెడ్డెమ్మ, వీరంకి నాగేశ్వరరావు, మహేష్, శివపార్వతి, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మారణకాండకు పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి

**నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 31( ప్రజా పాలన ప్రతినిధి. ) నరసరావుపేట పట్టణంలోని సార్వత్రిక క్రైస్తవ మరియు హిందూ, ముస్లిం సోదరులు చేపట్టిన శాంతిమ ర్యాలీ క్రిస్టియన్ పాలెంలో చర్చి దగ్గర నుండి కలెక్టరేట్ వరకు క్రైస్తవ మరియు హిందూ, ముస్లిం సోదరులతో కలిసి సంఘీభావంగా ర్యాలీలో నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం స్త్రీలను వివస్త్రను చేసి అత్యాచారం చేయడం పట్ల భారతదేశంలో ఉన్న అన్ని పత్రికలు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మేధావులు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయన్నారు. హిందూ మతోన్మాదంతో ముస్లింలు, క్రైస్తవులు, దళితులు, గిరిజనులపై దాడుల చేస్తూ దుర్మార్గమైన మారణకాండకు పాల్పడిన వారి పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు మణిపూర్ రాష్ట్రంలో హింసకాండను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సంపూర్ణ మద్దతు తెలిపారు. మణిపూర్ లో జరిగిన సంఘటనలు మరోసారి దేశంలో ఎక్కడ కూడా జరగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా డిమాండ్ చేసారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహాని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా , ఎస్సీ ఎస్సీ మానిటరింగ్ కమిటీ నెంబర్ మల్లెల అశోక్,ఎస్టీ కార్పొరేషన్ డైరెక్టర వెంకటేశ్వర్లు , డైరెక్టర్ సుజాత పాల్, టౌన్ బాప్టిస్ట్ చర్చి ప్రెసిడెంట్ పం గులూరి విజయ్ కుమార్, ఆంధ్ర ఎంఆర్పిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాల్వ రవి, మార్కు, తలారి నాని , క్రైస్తవ మరియు హిందూ, ముస్లిం మైనార్టీ సోదరులు మరియు ప్రజా సంఘాలు మరియు పెద్ద ఎత్తున మహిళలు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## రైతులను ఆదుకోలేని అసమర్థ ప్రభుత్వం: ఎమ్మెల్యే నిమ్మల, పొత్తూరి



నరసాపురం, జూలై 31 (ప్రజాపాలన ప్రతినిధి) :వైసిపి ప్రభుత్వ చేతకానితనంతోనే వేలాది ఎకరాలు వరద కారణంగా నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని తక్షణమే ఆదుకోవాలని పాలకొల్లు శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు, నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజులు డిమాండ్ చేశారు. సోమవారం నరసాపురం మండలం నవరసపురం గ్రామంలో వరద నీట మునిగిన ప్రాంతాలను, పంట పొలాలను, కాజ అవుట్ పాల్ స్లూయిజ్ ను వారు పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ తీరుకు నిరసనగా రైతులతో కలిసి గ్రామంలోని వంతెనపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్మల రామానాయుడు, పొత్తూరి రామరాజులు మాట్లాడుతూ గత సంవత్సరం జూలై నెలలో సంభవించిన వరదలలో మరమ్మతులు చేపట్టని కారణంగా నరసాపురం, పాలకొల్లు నియోజకవర్గాలలోని పలు అవుట్ పాల్స్ స్లూయిజ్ ల తలుపులు కొట్టుకొని పోయి పలు గ్రామాలు, వేలాది ఎకరాల పంట పొలాలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ఆ సమయంలో తాము రైతులతో కలిసి లాకులకు తక్షణమే మరమ్మతులు నిర్వహించాలని, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సబ్ కలెక్టరుకు వినతిపత్రం అందజేయగా 20 రోజుల్లో మరమ్మతులు చేపడతామని, రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారని ఏడాది గడిచినా నేటికీ లాకులకు మరమ్మతులు చేపట్టలేదని కేవలం వైసీపీ ప్రభుత్వ చేతకానితనం కారణంగా ప్రస్తుతం సంభవించిన వరదలకు పంట చేలు నీట మునిగాయని రైతులు తీవ్రంగా నష్టపోయారని వారు విమర్శించారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో పంట నీట మునిగిన రైతులకు బ్యాంకు రుణాలను రద్దు చేసి కొత్త రుణాలను అందజేసేవారని వైసిపి ప్రభుత్వం గత నాలుగేళ్లుగా రైతులను ఆదుకోకపోగా కొత్త రుణాలు కూడా ఇవ్వకపోవడం వలన రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి లాకులకు మరమ్మత్తులు నిర్వహించాలని, రైతులను తక్షణమే ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో ప్రభుత్వానికి రైతులే తగిన బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. రాష్ట్రంలో చంద్రబాబు పరిపాలన రావాలి రైతులు బాగుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్షేమ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట .జూలై 31 (ప్రజాపాలన ప్రతినిధి. )మహాత్మా జ్యోతిబా ఫూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలను అకస్మాత్ తనిఖీ చేపట్టిన నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.నరసరావుపేట లింగంగుంటలోనే స్థానిక మహాత్మా జ్యోతిబా ఫూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలను అకస్మాత్ తనిఖీ చేపట్టిన గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అనంతరం బాలికల తరగతి గదులు, వసతి గదులు, భోజనశాల, మరుగుదొడ్లు, పరిశీలించారు అనంతరం విద్యార్థులకు మధ్యాహ్నం భోజనాన్ని బియ్యం, కోడిగుడ్డు, కర్రీస్ ని స్వయంగా వెళ్లి పరిశీలించి రుచి చూశారు MJPAPBCWR బాలికల పాఠశాలకు కావలసిన వసతులను గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి ఉపాధ్యాయులు వివరించారు.

## అధిక ఫీజు వసూలుపై గాంధీ విగ్రహం వద్ద ధర్నా





విశాఖపట్నం, ప్రజా పాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీఓ నెంబర్ 107, 108 తీసుకు వచ్చి ఫీజ్ లు పెంచడం దుర్మార్గమైన చర్య అని స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండి పడింది. ముఖ్యమంత్రి జగన్ రేపు విశాఖపట్నం పర్యటనలో ఫీజులు తగ్గిస్తూ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. విశాఖ నగరంలోని జీవీఎంసీ ఎదురుగా గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యాన్ని ప్రైవేటు చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పేద విద్యార్థులకు విద్యతోపాటు వైద్యాన్ని కూడా దూరం చేస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యల వల్ల వెనుకబడిన వారు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, దీని దృష్టిలో పెట్టుకొని తక్షణం కార్పొరేట్ స్కూల్లలో ఫీజులతోపాటు, అధికంగా వసూలు చేస్తున్న వైద్య ఫీజులపై చర్యలు తీసుకోవాలన్నారు.

## విశాఖ జిల్లా పెందుర్తి లో దారుణం

విశాఖపట్నం ప్రజా పాలన ప్రతినిధి : విశాఖ జిల్లా,పెందుర్తి లో దారుణం చోటుచేసుకుంది. వాలంటరీగా సేవలందించేందుకు ముందుకు వచ్చిన ఓ వ్యక్తి ఓ వృద్ధురాలినీ దారుణంగా హత్య చేశాడు. సుజాతనగర్ లో వాలంటరీగా పనిచేస్తున్న రాయవరపు వెంకటేష్ పార్ట్ టైంగా చికెన్ షాపులో పనిచేస్తున్నాడు.. గత రాత్రి షాపు పనులు ముగించుకొని షాప్ యజమాని తల్లికి మిగిలిన చికెన్ ఇవ్వమని చెప్పాడు.. దాంతో సుజాతనగర్, 80 ఫీట్ రోడ్ శివారులో ఉన్న యజమాని తల్లి ఇంటికి వెళ్లాడు.. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న వాలంటరీ రాయవరపు వెంకటేష్ ఆ వృద్ధురాలి మెడలో ఉన్న బంగారు గొలుసును దొంగలించే ప్రయత్నం చేశాడు. ఇందులో భాగంగా తలగాడితో కిరాతకంగా హత్య చేశాడు. కొంతసేపటి తర్వాత తన యజమాని ఇంటికి వచ్చేసరికి తల్లి మృతజీవిగా ఉండడంతో కొడుకు పోలీసులకు సమాచారం అందించాడు.. సీసీ కెమెరా ద్వారా వాలంటరీ వెంకటేష్ ఈ హత్య చేశాడని తెలుసుకొని కొద్ది సమయంలోనే అదుపులోకి తీసుకున్నారు.

# పవర్ ఫుల్ గా విశ్వక్ సేన్

## "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" ఫస్ట్ గ్లింప్స్





టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ దాస్ కా ధమ్కి చిత్రం తో ప్రేక్షకులని ఆకట్టుకున్నాడు. ఇప్పుడు కృష్ణ చైతన్య దర్శకత్వం లో తన రాబోయే యాక్షన్ మూవీకి గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రం తో ప్రేక్షకులని అలరించడానికి రెడీ అవుతున్నాడు. ఈ చిత్రం టైటిల్ ను రివీల్ చేస్తూ, మేకర్స్ ఫస్ట్ గ్లింప్స్ ను రిలీజ్ చేశారు. నేహా శెట్టి కథానాయికగా నటిస్తుండగా, అంజలి కీలక పాత్ర పోషించింది. టైటిల్ అనౌన్స్‌మెంట్ టీజర్ పవర్ ఫుల్ గా ఉంది. విశ్వక్సేన్ ను మునుపెన్నడూ చూడని పాత్రలో చూపించారు మేకర్స్. ఈ చిత్రంలో నాజర్, సాయి కుమార్, గోపరాజు రమణ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. యువన్ శంకర్ రాజా అందించిన బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ తో టీజర్ వేరే లెవెల్ లో ఉంది. ఈ పొలిటికల్ యాక్షన్ ఎంటర్టైనర్ ను సితార ఎంటర్టైన్మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ లపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఈ డిసెంబర్‌లో థియేటర్లలో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.

# బేబీ క్లైమాక్స్.. మెగాస్టార్ ఊహించని రియాక్షన్



బేబీ.. చిన్న సినిమాగా వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఆనంద్ దేవరకొండ కి చాలా కాలం తర్వాత వచ్చిన హిట్ ఇది. అసలు ఆయన కెరీర్ లో బెస్ట్ సినిమా అని చెప్పొచ్చు. ఈ మూవీలో వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించింది. విరాజ్ మరో కీలక పాత్రలో నటించారు. విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్న 'కలర్ ఫొటో' సినిమాకు కథ అందించడమే కాకుండా నిర్మాతగా కూడా వ్యవహరించిన సాయి రాజేష్ నీలం ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఎస్‌కెఎన్ నిర్మించిన ఈ సినిమా ఇటీవల ప్రేక్షకుల ముందు కొచ్చింది. కాగా, ఈ మూవిని చూసి టాలీవుడ్ సెలబ్రెటీలు అందరూ ఇంప్రెస్ అవతున్నారు. ఇప్పటికే అల్లు అర్జున్ స్పెషల్ మీటింగ్ పెట్టి ప్రశంసలు కురిపించారు, రామ్ లాంటి యంగ్ హీరో స్పెషల్ గా విషెస్ చెప్పారు. ఇప్పుడు మెగాస్టార్ వంతు వచ్చింది. ఆయన కూడా ఈ మూవీ టీమ్ పై ప్రశంసల వర్షం కురిపించారు. మూవీలో నటించిన వారి దగ్గర నుంచి డైరెక్టర్ , ప్రొడ్యూసర్ ని ఒక్కొక్కరి గురించి మాట్లాడుతూ మరీ పొగిడారు. ఇక, ముఖ్యంగా బేబీ లీడ్ రోల్ చేసిన వైష్ణవి చైతన్యను సహజ నటి అంటూ పొల్చారు. వైష్ణవి పాత్రలో చూపించిన వేరియేషన్స్ , ఆమె మేకోవర్ ఇలా స్పెషల్ పొగడటం విశేషం. ఆమె మంచి భవిష్యత్తు ఉందని కొనియాడారు. ఇండస్ట్రీలో కొత్త టాలెంట్ ని ప్రొత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్న చిరు, మూవీలోని ఒక్కో సీన్ ని తీర్చిన విధానాన్ని వివరించడం విశేషం. ఇక, ఆనంద్ దేవర కొండ నటనను కూడా ఆయన మెచ్చుకున్నారు. తన ప్రియురాలి గురించి నిజం తెలిసిన సందర్భంలో ఆనంద్ కనబరిచిన భావోద్వేగాలు చూసి అతనిలో ఇంత గొప్ప నటుడు ఉన్నాడా? అని ఆశ్చర్యపోయానన్నారు. ఇఖ విరాజ్ అశ్విన్ చక్కగా నటించారన్నారు. లవ్ స్టోరిస్ చాలా చూస్తుంటామని, కానీ ఈ సినిమాలో అందరూ మంచి వాళ్లే అని, విలన్ లేకుండా ఇంత బాగా చూపించగలిగారు అంటే సర్ ప్రైజ్ అయ్యాను అని చెప్పారు. ఈ సినిమాని పిల్లల కన్నా ముందు తల్లిదండ్రులు చూడాలని ఆయన అన్నారు. టెక్నాలజీ మాయలోపడి పిల్లలు ఏవిధంగా చెడిపోతున్నారో? ఏ వయసులో వారిని ఎలా జాగ్రత్తగా చూసుకోవాలో ఈ మూవీ చూసి వారు తెలుసుకోవాలి అని అన్నారు. ఇక, ఈ మూవీ క్లైమాక్స్ విషయంలో చిరు షాకింగ్ కామెంట్స్ చేశారు. మొదట ఈ మూవీ క్లైమాక్స్ మరోలా ఉంటే బాగుండేది అనిపించిందని, కానీ, తర్వాత డైరెక్టర్ సాయి రాజేష్ కథను చివరకు కన్విన్స్ చేసిన విధానం తనకు బాగా నచ్చిందని చెప్పారు.

# గుంటూరు కారం'లో సర్ ప్రైజింగ్ ట్విస్ట్ ?




సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో 'గుంటూరు కారం' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలోని ఇంటర్వెల్ సీక్వెన్స్ పై ఓ క్రేజీ అప్ డేట్ వినిపిస్తోంది. ఈ ఇంటర్వెల్ సీక్వెన్స్ లో మహేష్ బాబు క్యారెక్టర్ గురించి ఓ సర్ ప్రైజింగ్ ట్విస్ట్ రివీల్ అవుతుందని తెలుస్తోంది. ఈ ట్విస్ట్ సినిమా మొత్తానికే హైలైట్ గా నిలుస్తోందట. ఈ సీక్వెన్స్ లో మహేష్ కూడా పూర్తిగా రఫ్ అండ్ రగ్గుడ్ లుక్ లో కనిపిస్తాడని తెలుస్తోంది. గుంటూరు మిర్చి యాడ్ నేపథ్యంలో ఈ కథ నడుస్తోందని తెలుస్తోంది. పైగా ఈ కథలో ఫ్యామిలీ సెంటిమెంట్ కూడా హైలైట్ గా ఉంటుందట. ముఖ్యంగా మహేష్ బాడీ లాంగ్వేజ్ కి సరిపడే సరికొత్త స్టోరీతో త్రివిక్రమ్ ఈ సినిమా కథని ప్లాన్ చేశాడట. ఇక ఈ సినిమా తర్వాతి షెడ్యూల్ ని జులై మొదటి వారానికి వాయిదా పడ్డట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్ లో మహేష్ పై కొన్ని యాక్షన్ సీన్స్ ను షూట్ చేస్తారని టాక్. పైగా ఈ సినిమాను తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఒకేసారి రిలీజ్ చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. హారిక %డ% హాసిని క్రియేషన్స్ భారీ ఎత్తున ఈ సినిమాని నిర్మిస్తోంది. ఈ సినిమా మహేష్ కెరీర్లో 28వ సినిమాగా తెరకెక్కుతుంది. జనవరి 13, 2024న రిలీజ్ కానున్న ఈ సినిమాలో పూజా హెగ్డే, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు.

# రామ్ పై డబుల్ భారం!



పూరి జగన్నాథ్, చార్మి కాంబినేషన్లో ఇప్పటివరకు కేవలం ఒకే ఒక్కసారి ఇస్మార్ట్ శంకర్ సినిమాతో సక్సెస్ చూశారు. చార్మి నిర్మాణ భాగస్వామ్యంలో పూరి జగన్నాథ్ జ్యోతిలక్ష్మి రోగ్ పైసా వసూల్ మెహబూబా వంటి సినిమాలు చేసుకుంటూ వచ్చారు. ఆ సినిమాలో వరుసగా ఫ్లాప్ అయ్యాయి. ఇక రామ్ పోతినేని ఇస్మార్ట్ శంకర్ సినిమాతో ఊహించిన విధంగా సక్సెస్ అందుకున్నారు. ఆ తర్వాత పూరి కొడుకుతో రొమాంటిక్ అనే సినిమా చేయగా అది దారుణంగా డిజాస్టర్ అయ్యింది. ఇక లైగర్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆ సినిమాతో అయితే పూరి కెరీర్ పై కూడా చాలా ప్రభావం పడింది. అంతే కాకుండా ఆర్థికంగా కూడా చాలా రోజులు ఇబ్బంది పడాల్సి వచ్చింది. నష్టపోయిన డిస్ట్రిబ్యూటర్స్ అందరూ కూడా పూరిపై విమర్శలు చేయడం స్టార్ట్ చేశారు. అయితే ఈ స్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొన్న పూరి చార్మి ఇద్దరు కూడా తదుపరి సినిమా పైనే చాలా ఆశలు పెట్టుకున్నారు. రామ్ పోతినేనితో మళ్ళీ ఇస్మార్ట్ కాంబినేషన్ను రిపీట్ చేస్తూ డబుల్ ఇస్మార్ట్ అనే సినిమా చేస్తున్నారు. రామ్ పోతినేని మాస్ హీరో గా అయితే మంచి క్రేజ్ అందుకుంటూ వస్తున్నాడు. ఈ సినిమా సక్సెస్ అయితే అతని కెరీర్ మీద పెద్దగా ప్రభావం పడకపోవచ్చు కానీ పూరి, చార్మిల మీద మాత్రం తీవ్రస్థాయిలో ప్రభావం పడే అవకాశం ఉంది. లైగర్ సినిమాతో పాన్ ఇండియా మార్కెట్లో దూసుకుపోవాలి అనుకున్న పూరీ ఛార్మికి కోలుకోవాలని దెబ్బ పడింది. ఇక మొత్తానికి రామ్ మాత్రమే వారిని మరోసారి నమ్ముతున్నాడు. ఇక ఈ సినిమాకు సంబంధించిన మొదటి షెడ్యూల్ ను ఇటీవల ముంబైలో ఫినిష్ చేశారు. ఇక నెక్స్ట్ షెడ్యూల్ను విదేశాల్లో మొదలుపెట్టాలని అనుకుంటున్నారు. ఈ సినిమాలో యాక్షన్స్ సీన్స్ ఊహించని స్థాయిలో ఉంటాయట. పాన్ ఇండియా స్థాయిలోనే ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక ఈ డబుల్ ఇస్మార్ట్ సినిమాను ప్రపంచవ్యాప్తంగా 2024 మార్చి 8వ తేదీన విడుదల చేయాలని ముందే క్లారిటీ అయితే ఇచ్చారు. ఇక మరోవైపు రా రామ్ పోతినేని బోయపాటి దర్శకత్వంలో చేస్తున్న స్కంద సినిమా విడుదలకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే.

# రాజమౌళి నుంచి మరో మల్టీస్టారర్ ?



రాజమౌళి – మహేష్ బాబు సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుంది ? అంటూ మహేష్ ఫ్యాన్స్ తో పాటు తెలుగు ప్రేక్షకులు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో ఈ సినిమా గురించి రోజుకొక పుకారు వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఈ సినిమా రెండు పార్ట్ లుగా రాబోతుందని.. మొదటి పార్ట్ లో మహేష్ హీరోగా, రెండో పార్ట్ లో మరో స్టార్ హీరో హీరోగా నటిస్తాడని రూమర్లు వచ్చాయి. మెయిన్ గా రెండో పార్ట్ లో ఓ బాలీవుడ్ హీరో కనిపిస్తాడని.. మొత్తానికి జక్కన్న ఈ సినిమాని కూడా మల్టీస్టారర్ గా ప్లాన్ చేస్తున్నాడట.కాగా సూపర్ స్టార్ పుట్టినరోజు అయిన ఆగస్ట్ 9న ఈ చిత్రాన్ని ప్రారంభించనున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం మహేశ్.. త్రివిక్రమ్ సినిమాతో బిజీగా ఉన్నారు. నవంబర్ లోపు త్రివిక్రమ్ 'గుంటూరు కారం' సినిమాని ఫినిష్ చేసేలా ప్లాన్ చేస్తాడట. అనంతరం మహేష్ రాజమౌళి సినిమా పై వెళ్లనున్నాడు. ఇక రాజమౌళి, మహేష్ సినిమా కోసం ప్రస్తుతం స్క్రిప్ట్ పై కసరత్తులు చేస్తున్నాడు.రచయిత విజయేంద్రప్రసాద్, మహేశ్ కోసం ఒక పవర్ ఫుల్ స్క్రిప్టు రాశారని.. ముఖ్యంగా ఆఫ్రికా బ్యాక్ డ్రాప్ లో అడ్వెంచర్ థ్రిల్లర్ గా ఈ కథా నేపథ్యం సాగుతుందని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.

# బుర్రిపాలెంలో కృష్ణ కాంస్య విగ్రహం!



తెలుగు చలన చిత్ర పరిశ్రమకి సూపర్ స్టార్ కృష్ణ అందించిన సేవల గురించి చెప్పాల్సిన పనిలేదు. పరిశ్రమ లో ఆయన ఓ చెరగని సంతకం. అత్యధిక చిత్రాల్లో నటించిన ఏకైక ఓ లెజెండ్. బుర్రిపాలెం బుల్లోడిగా ఆయనో సంచలనం. ఆయన కు స్వగ్రామం అంటే ఎంతో ఇష్టం. సినిమాల్లోకి వెళ్లినా ఏ నాడు స్వగ్రామాన్ని మరువలేదు. హైదరాబాద్ లో స్థిరపడిన తర్వాత కూడా సొంత ఊరుకి వెళ్లేవారు. ఇప్పటికీ గ్రామం లో మూడంతస్తుల భవనం ఉంది. ఆయన కుటుంబ సభ్యులు ఎవరెళ్లినా ఆ ఇంట్లోనే బస. కృష్ణ తల్లి పేరు నాగరత్నమ్మ. ఆమె పేరుమీదే పాఠశాల ఉంది. గీతా మందిరం.. బస్టాఫ్.. ఆలయం ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు.. అభిమానులు కృష్ణ జ్ఞాపకార్థం కాంస్య విగ్రహన్ని ఆవిష్కరించబోతున్నారు. ఆగస్టు 5 ఈ కార్యక్రమం చేస్తున్నట్లు ఆదిశేష గిరిరావు తెలిపారు. కృష్ణ.. మహేష్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సుధాస్వామి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. విజయవాడ నుంచి బుర్రిపాలెం వరకూ ర్యాలి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమానికి పలువురు సీనీ, రాజకీయప్రముఖులు కూడా తరలి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. విగ్రహాన్ని తెనాలికి చెందిన సూర్య శిల్ప శాల లో ప్రత్యేకంగా తయారు చేయించారు. వాస్తవానికి ఈ ఆవిష్కరణ కార్యక్రమం గత మూడు నెలల నుండి వాయిదా పడుతూ వస్తుంది. కృష్ణ పుట్టిన రోజైన మే 31న విగ్రహావిష్కరణ చేయాలనుకున్నారు. కానీ అప్పుడు సాధ్యపడలేదు. తాజాగా అధికారికంగా తేదీ ప్రకటించడంతో అభిమానులు..గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ వేడుక కు మహేష్ విచ్చేస్తారా? లేదా? అన్నది తెలియాలి. స్వగ్రామంలో తండ్రి కాంస్య విగ్రహం ఆవిష్కరణకు ఆయన వస్తే బాగుంటుందని అభిమానులు కోరుకుంటున్నారు. ప్రస్తుతం మహేష్ గుంటూరు కారం లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. అయితే ఆయన షూట్లో బిజీ గా ఉన్నారా? విదేశాలకు వెకేషన్ కి వెళ్లారా? అన్నది స్పష్టత లేదు.

జై భీమ్
మీరెంతో మీకంత - మేమెంతో మాకంత
రాష్ట్రాలలో ఉన్న OC వర్గాలు రిజర్వేషన్స్ వలన
ఆ వర్గాలకు నష్టం జరుగుతోందని బాధపడుతున్నారు
అందువల్ల
అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే...
అంబేడ్కర్ ప్రతిపాదించిన జనాభా ప్రాతిపదికన
రిజర్వేషన్స్ కల్పించి అన్ని కులాలను ABCD లుగా
విభజించి సమన్యాయం చేయడానికి 75 సం.ల
తరువాత మొట్టమొదటి సరిగా AP,TS లో ఉన్న
1,20,000 మంది PARS సభ్యులు మద్దతు ఇస్తున్నారు
మరి మీరు కూడా www.puleambedkarrajyadhikarasamithi.com
వెబ్సైట్ ద్వారా మెంబర్ గా చేరి మద్దతు తెలుపగలరా ?
శివ భాగ్యరావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/ 25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.